మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి
సోమవారం
26-06-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 171
పేజీలు : 8

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM

ఆషాఢ మాసం, సోమవారం, తిథి : అష్టమి తె.12.25 వరకు, నక్షత్రం: ఉత్తరఫల్గుని, మ : 12.43 వరకు, వర్జ్యం: సా.09.49-11.33 వరకు, దుర్ముహూర్తం: మ.12.44-01.36 వరకు, రాహుకాలం: ఉ.07.25-09.03 వరకు

భారత్, ఈజిప్ట్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం

ఎంఓయూపై సంతకాలు

ప్రధాని మోడీకి ఈజిప్టు అత్యున్నత పురస్కారం

1000 ఏళ్ల నాటి మసీదును సందర్శించిన మోడీ..

కైరో, జూన్ 25: ప్రధాని ప్రస్తుతం ఈజిప్టు పర్యటనలో ఉన్నారు. ఆదివారం రాజధాని కైరోలో ప్రధాని నరేంద్ర మోడీ, ఆ దేశాధ్యక్షుడు అడెల్ ఫతాహ్ అల్ సిసి ఈజిప్టు అవగాహన ఒప్పంద పత్రంపై సంతకాలు చేశారు. 1915లో ప్రారంభించిన ఈ పురస్కారాన్ని.. దేశంతోపాటు మానవాళికి విశేష సేవలందించే వివిధ దేశాల అధినేతలు, రాజులు, ఉపాధ్యక్షులకు అందిస్తున్నారు. తాజాగా మోడీకి ఈ పురస్కారం వరించింది. అంతర్జాతీయ స్థాయిలో ప్రధాని మోడీకి ఇది 13వ పురస్కారం కావడం విశేషం. ఈజిప్టు పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ.. అక్కడి ఓ పురాతన మసీదును సందర్శించారు. మరోవైపు కైరోలోని హెలియోపోలిస్ యుద్ధ శ్మశానవాటికను కూడా ప్రధాని నరేంద్ర మోడీ సందర్శించారు. మొదటి ప్రపంచ యుద్ధంలో వీరమరణం పొందిన భారత సైనికులకు ఆయన నివాళులర్పించారు. ప్రధాని మోడీ కూడా అల్ హకీమ్

..మిగతా 2లో

జగన్.. దౌర్జన్యం ఇకపై చెల్లదు

కుల, మత ప్రస్తావన రెచ్చగొట్టేందుకు కాదు.. కుల సర్దుబాటు కోసమే కులప్రస్తావన తీసుకొచ్చా : పవన్

మహిళల రిజర్వేషన్ల విషయంలో జనసేన ముందుంటుంది

రాజోలు విజయం జనసేనకు ఊపిరి పోసింది

పులివెందుల సంస్కృతిని అన్ని చోట్లా తీసుకొచ్చారు

చవకబారు రాజకీయాల వల్లనే రాష్ట్రం అస్తవ్యస్తం

రూ.200 లంచం తీసుకున్న ఉద్యోగికి మన దేశంలో శిక్ష పడుతోంది.. కానీ రూ.5వేల కోట్లు తినేసిన వాడు రాష్ట్రాన్ని పాలిస్తున్నాడు

జనసేనాధినేత పవన్ కళ్యాణ్

కుల రాజకీయాలతో వ్యవస్థ నాశనమౌతోంది

రాజోలు, జూన్ 25 (మనం న్యూస్):

కుల ప్రాతిపది కన రాజ కీయం చేస్తే, వ్యవస్థ నాశనం అవుతుందని.. వైసీపీ ఇదే చేస్తోందని జనసేనాధినేత పవన్ కళ్యాణ్ ధ్వజమెత్తారు. ఆదివారం అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని దిండి రిసార్ట్స్‌లో రాజోలు నియోజకవర్గ జనసేన ముఖ్య నేతలతో పవన్ కళ్యాణ్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ పటిష్టత చెందాలంటే భావజాలం అవసరమని, ఇదే జనసేన పార్టీ అని పేర్కొన్నారు. గత ఎన్నికల్లో రాజోలులో వెలిగిన చిరు దీపం.. ఈరోజు కడప రాజంపేట దాకా వెలుగుతోందన్నారు. పులివెందుల నుంచి వచ్చి ఇక్కడ దౌర్జన్యం చేస్తున్నారని, వారి ఆటలు సాగవన్నారు. తాను ఎవరు వచ్చినా ఈ దౌర్జన్యాలను, అక్రమాలను అడ్డుకుని తీరుతానని స్పష్టం

..మిగతా 2లో

కేదార్‌నాథ్ యాత్రకు తాత్కాలిక బ్రేక్..!

ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలు..



వివరాలు.. 2లో



సుంకం తగ్గింపు

2

అమెరికా ఉత్పత్తులపై సుంకాన్ని తగ్గించిన భారత్!

రాబోయే మూడు నెలల్లో ఈ సుంకాలు తగ్గనున్నాయి

జూన్ 30 వరకు ఇంటర్నెట్ నిషేధం

మరో ఐదు రోజులు పాటు పొడిగించింది

మణిపూర్ ప్రభుత్వం కీలక నిర్ణయం..

2

మణిపూర్‌లో శాంతి నెలకొల్పేందుకు అన్ని చర్యలూ తీసుకుంటున్నాం : అమిత్ షా

త్వరలోనే మూల్యం చెల్లించక తప్పదు

సాధారణంగా ఒక పార్టీ నేతలు మరో పార్టీ నేతలపై విమర్శలు చేస్తారు

కానీ సొంత పార్టీ నేతలే వారి ఇంట్లోని మహిళల గురించి మాట్లాడుతున్నారు

ఇది నెల్లూరు రాజకీయ సంస్కృతి కాదు

ఆనం సంచలన వ్యాఖ్యలు..

నెల్లూరు, జూన్ 25 (మనం న్యూస్) : వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి తాజాగా సంచలన వ్యాఖ్యలు చేశారు. సాధారణంగా ఒక పార్టీ నేతలు మరో పార్టీ నేతలపై విమర్శలు చేస్తారని.. కానీ వైసీపీకి చెందిన నేతలు సొంత పార్టీకి చెందిన నేతలు, వారి ఇంట్లోని మహిళల గురించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఇది నెల్లూరు రాజకీయ సంస్కృతి కాదని హితవు పలికారు. ఎన్నికల్లో టికెట్‌కు మీకు పోటీ వస్తున్నారని భావించి, కుటుంబంలోని స్త్రీల గురించి మాట్లాడడం ఎంతవరకు సమంజసం? అని ప్రశ్నించారు. ఈ ధోరణి బాధాకరమైందని, మంచి సంప్రదాయం కాదని పేర్కొన్నారు. నెల్లూరు ప్రజలు

..మిగతా 2లో

రాజీనామా చేసి పోటీకి సిద్ధమా

ఆనంకి ఎమ్మెల్యే అనిల్ ఛాలెంజ్..

ఓడిపోతే తప్పుకుంటా : అనిల్ కుమార్ యాదవ్

నెల్లూరు, జూన్ 25 (మనం న్యూస్) : నెల్లూరు మాజీ ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ తాజాగా ఆనం రామనారాయణరెడ్డికి సవాల్ విసిరారు. 2024 ఎన్నికల్లో దమ్ముంటే నెల్లూరు సిటీ నుంచి తనతో పోటీ చేయాలన్నారు. ఒకవేళ తాను ఎన్నికల్లో ఓడిపోతే.. రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటానన్నారు. చరిత్ర కలిగిన కుటుంబం నుంచి వచ్చిన ఆనం.. కనీసం రాజీనామా చేసి వేరే పార్టీకి వెళ్లుంటే బాగుండేదని అభిప్రాయపడ్డారు. తనని రాజీనామా చేసి పోటీకి సిద్ధమా అని ఆనం ప్రశ్నించారని.. ఇప్పుడు రాజీనామా చేసినా, జనవరిలోనే ఎన్నికలు వస్తాయని అన్నారు. జిల్లాలో ఎక్కడ పోటీ చేసినా, తనకు గెలిచే సత్తా ఉందని ఆనం చెబుతున్నారని.. తనని బచ్చాగాడు అని కామెంట్ చేశారని..

..మిగతా 2లో

28న నాలుగో విడత అమ్మ ఒడి

కురుపాం నియోజకవర్గంలో సీఎం జగన్ పర్యటన

అమరావతి, జూన్ 25 (మనం న్యూస్) : ఈ నెల 28న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం నియోజకవర్గంలో పర్యటించనున్నారు. జగనన్న అమ్మ ఒడి పథకం నాలుగో ఏడాది నిధులను సీఎం వైఎస్ జగన్ విడుదల చేయనున్నారు. ఉదయం 8 గంటలకు తాడేపల్లి నివాసం

..మిగతా 2లో

శ్రీశైలం దేవస్థానంలో ఆర్జిత సేవలు

స్వామివారి స్పర్శ దర్శనం టికెట్లు విడుదల

2

ఏపీలో డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలి

మోడీ నాయకత్వంలోని రోడ్ మ్యాప్‌తో ముందుకెళ్లాం

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు

అమరావతి, జూన్ 25, (మనం న్యూస్) : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు షాకింగ్ కామెంట్స్ చేశారు. ఏపీలో డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలన్నదే తన కోరికంటూ.. మోడీ నాయకత్వంలోని రోడ్ మ్యాప్‌తో ముందుకెళ్లామన్నారు సోము వీర్రాజు. పవన్ కల్యాణ్, ముద్రగడ పద్మనాభం మధ్య వివాదంపై స్పందించిన ఆయన దానిని రాజకీయంగా మాత్రమే చూడాలని..

..మిగతా 2లో

మంచిమాట

మనల్ని భారం అనుకునే వారికి దూరంగా ఉండు. మనల్ని బంధంగా భావించే వారికి దగ్గరగా ఉండు అప్పుడే మన వ్యక్తిత్వానికి విలువ ఉంటుంది.

శుభోదయం

భారత్, ఈజిప్ట్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం

(మొదటిపేజీ తరువాయి)

మసీదును సందర్శించారు. అల్ హకీమ్ మసీదు 11వ శతాబ్దానికి చెందినది. ఇది ఈజిప్టులో సాంస్కృతిక, చారిత్రక ప్రాముఖ్యతను కలిగి ఉంది. ఈ మసీదు భారతదేశం, ఈజిప్ట్ పంచుకున్న గొప్ప సాంస్కృతిక వారసత్వానికి చిహ్నం. బోహ్రా కమ్యూనిటీ అవిశ్రాంత కృషి వల్ల ఈ మసీదు పునరుద్ధరణ సాధ్యమైంది. మతపెద్దలతో కలిసి అల్- హకీం- మసీదును కలియదిరిగిన ఆయన.. ప్రార్థనా మందిరం గోడలు, తలుపులపై చెక్కిన శాసనాలను పరిశీలించారు. 11వ శతాబ్దానికి చెందిన ఈ మసీదులో ఇటీవల చేపట్టిన పునరుద్ధరణ పనులను దావూదీ బోహ్రా వర్గానికి చెందిన మతపెద్దలు మోడీకి వివరించారు. 11వ శతాబ్దంలో కైరోలోనే అతిపెద్ద మసీదుల్లో 'అల్- హకీం- మసీదు' ఒకటిగా నిలిచింది. వెయ్యేళ్ల చరిత్ర కలిగిన ప్రఖ్యాత మసీదు 13,560 చదరపు మీటర్ల పరిధిలో విస్తరించింది. ఇందులో ప్రధాన ప్రార్థనా మందిరమే ఐదువేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉంది. దీనిని ఫాతిమిద్కు (అరబ్ మూలాలున్న ఇస్మాయిలీ షియా వర్గం) చెందిన దావూదీ బోహ్రా వర్గం వారు ఇటీవల పునరుద్ధరించారు. ఈజిప్టుకు చెందిన ఈ దావూదీ బోహ్రాలు.. తొలుత యెమెన్, అక్కడ నుంచి భారత్కు వచ్చి స్థిరపడ్డారు. భారత్లో ఈ వర్గం జనాభా సుమారు 5 లక్షల వరకు ఉంటుందని అంచనా. ప్రధాని మోడీ ఈ సంవత్సరం ప్రారంభంలో జరిగిన రిపబ్లిక్ డే పరేడ్లో అధ్యక్షుడు అల్ సిసిని ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. అల్ సిసి భారత పర్యటన అనంతరం ప్రధాని మోడీ ఈజిప్ట్ చేరుకున్నారు. అల్ సిసి భారతదేశ పర్యటన చాలా విజయవంతమైంది. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య వ్యూహాత్మ క భాగస్వామ్యాన్ని మరింత పటిష్టం చేసుకోవాలని సూచించారు. ౫ మోడీ తన హోటల్కు చేరుకున్నప్పుడు, అక్కడి స్థానిక ప్రజలు వందేమాతరం, మోడీ-మోడీ అని నినాదాలు చేస్తూ స్వాగతం పలికారు. ప్రధానికి స్వాగతం పలికేందుకు ఇండియన్ వాయిస్పోరా కూడా ఇక్కడ గుమిగూడి ప్రధాని మోడీకి స్వాగతం పలికింది. ప్రధాని మోడీ హయాంలో ఇరు దేశాల మధ్య అనేక ఒప్పందాలు జరిగాయి. ఇందులో వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, భద్రత, పునరుత్పాదక ఇంధనం, సాంస్కృతిక, ప్రజల మధ్య సంబంధాలపై చర్చలు జరిగాయి. ద్వైపాక్షిక సంబంధాలను వ్యూహాత్మక భాగస్వా మ్యంగా మార్చేందుకు ఇరువురు నేతలు ఎంఒయూపై సంతకాలు చేశారు. వ్యవసాయం, పురావస్తు శాస్త్రం, పురాతన వస్తువులు, చట్టం రంగంలో ఒప్పందం వంటి మూడు అంశాలపై రెండు దేశాల మధ్య అవగాహన ఒప్పందాలు జరిగాయి. 1997 తర్వాత భారత ప్రధాని ఈజిప్టులో పర్యటించడం ఇదే తొలిసారి. ఈజిప్టు అధ్యక్షుడు అబ్దెల్ ఫత్తా ఎల్-సిసి ఆహ్వానం మేరకు ప్రధాని మోడీ ఈజిప్టులో రెండు రోజులు పర్యటించనున్నారు.

కేదార్నాథ్ యాత్రకు తాత్కాలిక బ్రేక్..!

డెహ్రాడూన్, జూన్ 25: ఉత్తరాఖాండ్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. రానున్న రోజుల్లో వర్షాల తీవ్రత అధికమయ్యే అవకాశాలున్నాయని వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో అక్కడి ప్రభుత్వం అప్రమత్తమైంది. ప్రసిద్ధ కేదార్నాథ్ యాత్రను తాత్కాలికంగా నిలిపివేసింది. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు యాత్రకు అనుమతించొద్దని ముఖ్యమంత్రి పుష్కర్సింగ్ ధామి ఆదేశించారు. ఈ మేరకు రుద్రప్రయాగ కలెక్టర్ మయూర్ దీక్షిత్ వెల్లడించారు. ఇప్పటికే బయల్దేరి వెళ్తున్న యాత్రికులను సోన్ప్రయాగ వద్ద నిలిపివేశారు. వారు తలదాచుకునేందుకు తాత్కాలిక ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. మరోవైపు రాష్ట్ర విపత్తు నిర్వహణ కేంద్రాన్ని సీఎం పుష్కర్ సింగ్ధామి అకస్మాత్తుగా సందర్శించారు. అత్యవసర పరిస్థితులు ఏర్పడితే సన్నద్ధతపై ఆరా తీశారు. ఆదివారం ఉదయం 8 గంటల వరకు 5828 మంది యాత్రికులు సోన్ప్రయాగ నుంచి కేదార్నాథ్కు బయల్దేరినట్లు అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. వాళ్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు. కేవలం రుద్రప్రయాగ, సోన్ప్రయాగ, కేదార్నాథ్ ప్రాంతాల్లోనే కాకుండా రాష్ట్రంలోని వివిధ చోట్ల భారీ వర్షాల కారణంగా వరదలు సంభవించే అవకాశముందని అధికారులు హెచ్చరిస్తున్నారు. గడిచిన 24 గంటల్లో హరిద్వార్లో అత్యధికంగా 78 మి.మీ వర్షం కురిసినట్లు వాతావరణశాఖ చెబుతోంది. దేహ్రాడూన్లో 33.2 మి.మీ., ఉత్తరకాశీలో 27.7 మి.మీ మేర వర్షపాతం నమోదైంది. అధిక వర్షపాతం నమోదవుతున్న ప్రాంతాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎం ఆదేశించారు. అయా జిల్లాల అధికారులతో సమన్వయం చేసుకోవాలని, రెస్క్యూ ఆపరేషన్లకు సన్నద్ధం చేయాలని ఉన్నతాధికారులను కోరారు. ఆరోగ్య సిబ్బంది, పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సర్వసన్నద్ధంగా ఉండాలన్నారు. నదీ పరివాహక ప్రాంతాల్లో ఉన్న ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు.

జూన్ 30 వరకు ఇంటర్నెట్ నిషేధం

ఇంఫాల్, జూన్ 25 : శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ఉండేందుకు మణిపూర్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో ఇంటర్నెట్ సేవల నిషేదాన్ని మరో ఐదు రోజులు పాటు పొడిగించింది. ఈ మేరకు ప్రభుత్వం ఒక ప్రకటనను విడుదల చేసింది. జూన్ 30 మధ్యాహ్నం 3 గంటల వరకు ఇంటర్నెట్ నిషేధం కొనసాగుతుందని ఉత్తర్వుల్లో పేర్కొంది. హింసాత్మక ఘటనలతో అట్టుడుకుతున్న మణిపూర్లో మే 3న మొదటిసారిగా రాష్ట్రంలో ఇంటర్నెట్ను నిలిపివేశారు. కాగా మే3 నుంచి మణిపూర్లో చోటుచేసుకుంటున్న హింసాత్మక ఘటనల్లో ఇప్పటిదాకా 120 మంది ప్రాణాలు కోల్పోయారు. 3వేల మందికిపైగా గాయపడ్డారు. 4వేల ఇళ్లు ధ్వంసమయ్యాయి. మరోవైపు మణిపూర్లో శాంతి నెలకొల్పేందుకు అన్ని చర్యలూ తీసుకుంటున్నామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. ఈ విషయంలో ప్రధాని మోదీ ఎప్పటికప్పుడు తమకు సూచనలు ఇస్తున్నారని తెలిపారు. మణిపూర్లో ఘర్షణలు మొదలైన రోజు నుంచి ఈ అంశంపై తాను ప్రధాన మంత్రితో చర్చించని రోజే లేదన్నారు.

జగన్.. దౌర్జన్యం ఇకపై చెల్లదు

(మొదటిపేజీ తరువాయి)

చేశారు. గోదావరి సంస్కృతి గురించి జగన్ నేర్చు కోలేదన్నారు. వాళ్లకు ఎంత సేపు ఎవరిని చంపుదామా, ఎలా ఆక్రమించు కుందామా అన్న ఆలోచన తప్పితే ఇంకోటి చేత కాదంటూ సంచలన ఆరోపణలు చేశారు పవన్ కళ్యాణ్. రాజోలులో జనసేనను గెలిచించాలని, ఆ వెలుగుల్ని రాజంపేట వరకు ప్రసరింప చేసేలా చేయాలని పిలుపునిచ్చారు. క్రిమినల్స్ (నేరస్థులు) రాజకీయాల్లో ఉంటే విలువలు పాటించే వారు లొంగి పోతారని పేర్కొన్నారు. వైసీపీ ఫక్తు కుల ప్రాతిపదికన రాజకీయాలు చేస్తోందంటూ మండిపడ్డారు. అలాంటి చవకబారు రాజకీయాల వల్లనే రాష్ట్రం అస్తవ్యస్తంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు పవన్ కళ్యాణ్. ప్రజల ఓట్లతో గెలిచిన నాయకులు గోదారిని దాటి వెళ్లి పోయారంటూ ఎద్దేవా చేశారు. ప్రజలు ప్రశ్నిస్తే కేసులు పెడతారా అంటూ నిప్పులు చెరిగారు. రూ.200 లంచం తీసుకున్న ఉద్యోగికి మన దేశంలో శిక్ష పడుతోందని, కానీ రూ.5వేల కోట్లు తినేసిన వాడు రాష్ట్రాన్ని పాలిస్తున్నాడని వ్యాఖ్యానించారు. అది మన దౌర్భాగ్యమని అన్నారు. అర్థనారీశ్వరి తత్వం అంటూ మనం మహిళల్ని గౌరవిస్తాం కానీ.. రాజకీయాల్లో వాళ్లకు మూడోవంతు కూడా ఇవ్వలేకపోతున్నామని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. రాజకీయాల్లో ఆడపడుచులు మూడోవంతు ఉండాలని ఆకాంక్షించిన ఆయన.. మహిళల రిజర్వేషన్ల విషయంలో జనసేన ముందుంటుందని హామీ ఇచ్చారు. వర్గాలు ఉండటంలో తప్పు లేదు కానీ.. ఆ వర్గాలు పార్టీ జయించేలా ఉండాలే తప్ప, పార్టీని దిగజార్చే విధంగా ఉండకూడదని సూచించారు. రాజోలు విజయం తనకు ప్రేరణ ఇవ్వడం వల్లే.. ఉభయ గోదావరి జిల్లాల్లోనే కేంద్రీకృతం చేస్తు న్నామన్నారు. మాటల్ని ఆయుధంగా మార్చుకొని ముందుకు వెళ్లాలని చెప్పారు. తాను గొడవలు పెట్టుకోవడానికి కూడా సిద్ధమేనన్న ఆయన.. తన జనసేన కార్యకర్తల్ని కాపాడుకోవడానికి తన ప్రాణాల్ని అడ్డుపెడతానని చెప్పుకొచ్చారు. ఆంధ్రప్రదేశ్ను వైసీపీ నుంచి విముక్తి కలిగించాలని.. అది జరగాలంటే ముందు ఉభయ గోదావరి జిల్లాల్లో వైసీపీని జీరో చేయాలని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. గోదావరి జిల్లాల్లోని 34 సీట్లులో ఒక్క చోట కూడా వైసీపీ గెలవకూడదన్నారు. తమ ఓట్లతో రాపాక అసెంబ్లీకి వెళ్లారని.. రాపాక లాంటి వారిని రీకాల్ చేయాలని చెప్పారు. వైసీపీ చేసినట్లు తాను కుల రాజకీయాలు చేయలేనన్న పవన్.. విభిన్న కులాలు, మతాల నుంచి జనసేన సభ్యుల్ని తీసుకున్నట్లు వివరించారు. వైసీపీ నేతలు పులివెందుల సంస్కృతిని అన్ని చోట్లకు తెచ్చారని పవన్ అన్నారు. నేరగాళ్ల బెదిరింపులకు మంచివాళ్లు కూడా లొంగిపోతారని వ్యాఖ్యానించారు. వైసీపీ చేసినట్లు తాను కుల రాజకీయాలు చేయలేనని చెప్పారు. విభిన్న కులాలు, మతాల నుంచి జనసేన సభ్యులను తీసుకున్నట్లు వివరించారు. తమ పార్టీ ఓడిన తర్వాత కూడా నిలదొక్కుకోవడమే గొప్ప విషయమన్నారు. ప్రజలకు జనసేన భావజాలం అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. కుల, మత ప్రస్తావన రెచ్చగొట్టేందుకు కాదు. కుల సర్దుబాటు కోసమే కులప్రస్తావన తీసుకొచ్చాను. రాజోలు విజయం జనసేనకు ఊపిరి పోసింది. రాజకీయ పదవుల్లో మూడోవంతు మహిళలు ఉండాలి. ప్రజల హక్కులకు భంగం కలిగితే పోరాడతా.. ఎదురుతిరుగుతా. 200 లంచం తీసుకున్న ఉద్యోగికి శిక్ష పడుతుంది. వేల కోట్లు దోపిడీ చేసే నేతలు పరిపాలన చేస్తున్నారు. మన ఓట్లు తీసేస్తారు.. దొంగ ఓట్లు వేస్తారు.. జాగ్రత్త. మన ఓటుతో గెలిచి జవాబుదారీతనం లేకపోతే కుదరదు. పార్టీ నుంచి వెళ్లిపోయిన వారిని ప్రజలు రీకాల్ చేయాలి. రెఫరెండం పెట్టి అనర్హత వేటు వేసేలా చట్టాలు తీసుకురావాలి. గోదావరి జిల్లాల నుంచే మార్పు మొదలు కావాలి. వచ్చే ఎన్నికలు మార్పునకు సంకేతం. రాష్ట్ర భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ నడుం బిగించాలి అని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు.

టీడీపీలో మొదలైన సీట్ల పంచాయితీ..

- చంద్రబాబు చుట్టూనే తిరుగుతున్న నేతలు
- మళ్లీ గెలిచి అధికారంలోకి వస్తుందని అంచనాలు

అమరావతి, జూన్ 25 (మనం న్యూస్) : రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం మళ్లీ గెలిచి అధికారంలోకి వస్తుందని అంచనాలు ఊపందుకోవడంతో టిక్కెట్ల కోసం హడావిడి మొదలైంది. సిట్టింగులు, నియోజకవర్గ ఇంఛార్జ్లు ద్వితీయ శ్రేణి నాయకులు మధ్య సీట్ల పంచాయతీ మొదలైంది. టీడీపీ అధినేత చంద్రబాబుకు విన్నపాలు పెరుగుతున్నాయి. వచ్చే ఎన్నికలకు సంబందించి తమకు టికెట్ ఇవ్వాలని చాలా మంది ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే.. చంద్రబాబు మాత్రం సైలంట్గా వ్యవహరిస్తున్నారు. కానీ ఎంత మౌనంగా ఉన్నా కొంత మంది నుంచి మాత్రం బాబు తప్పించుకోలేక పోతున్నారనే వాదన వినిపిస్తోంది. ముగ్గురు కీలక యువ నాయకురాళ్లు.. చంద్రబాబు చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. మరీ ఆవివరాలు ఇప్పుడు చూద్దాం. వీరిలో శ్రీకాకుళంజిల్లా పలాస నియోజకవర్గం ఇంచార్జ్గా ఉన్న గౌతు శిరీష ముందు వరుసలో ఉన్నారు. వచ్చేఎన్నికలకు సంబంధించి తనకు టికెట్ కన్ఫర్మ్ చేయాలని ఆమె చంద్రబాబును కోరుతున్నారు. వాస్తవానికి గత ఎన్నికల్లో తొలిసారి టికెట్ తెచ్చుకుని పోటీ చేసిన గౌతు.. ఓటమి పాలయ్యారు. ఇక్కడ నుంచి వరుసగా రెండో సారి పోటీ చేసిన వైసీపీ నాయకుడు సీదిరి అప్పలరాజు విజయం దక్కించుకున్నారు. ప్రస్తుతం ఆయన మంత్రిగా ఉన్నారు. పైగా మత్స్యకార సామాజిక వర్గానికి చెందిన సీదిరిని ఓడించేందుకు అదే సామాజిక వర్గానికి చెందిన నేత కోసం చంద్రబాబు అన్వేషిస్తున్నారు. దీంతో గౌతు శిరీష ఆందోళన చెందుతున్నారు. మరోవైపు, ఉమ్మడి శ్రీకాకుళంలోని రాజాం నియోజకవర్గం నుంచి మాజీ స్పీకర్ ప్రతిభా భారతి కుమార్తె.. గ్రీష్మ కూడా ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ ఇక్కడ కోండ్రు మురళి ఉన్నారు. దీంతో చంద్రబాబు ఏమీ తేల్చ లేక ఈ మూడు నియోజకవర్గాలపై నాన్చుడు ధోరణిని అవలంభిస్తున్నారనే టాక్ వినిపిస్తోంది. చివరకు ఈ టికెట్లను ఎవరికి కేటాయించినా.. వివాదాలు మాత్రం ఖాయంగా కనిపిస్తున్నాయి. ఇక ఉమ్మడి అనంతపురం జిల్లాలోని శింగనమల నియోజకవర్గం నుంచి టికెట్ కోసం కన్వర్మేషన్ కోసం.. బండారు శ్రావణి ఎదురు చూస్తున్నారు. ఇక్కడ నుంచి ఈమె కూడా.. గత ఎన్నికల్లో పోటీ చేసి వైసీపీ పై ఓడిపోయారు. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన బండారుకు ఇప్పుడు టీడీపీలోనే అంతర్గత కుమ్ములాటలు ఎక్కువగా ఉన్నాయి. దీంతో ఇక్కడ నుంచి ఎం.ఎస్ రాజును నిలబెడతారనే ప్రచారం ఉండడంతో ఆమె ఏడాది ముందు నుంచి తన ప్రయత్నాలు చేస్తున్నారు. విజయవాడ లోక్ సభ టికెట్టు కోసం కేసీనేని బ్రదర్స్ మధ్య పరోక్ష యుద్ధం నడుస్తున్న సంగతి తెలిసిందే. తనను పక్కనపెట్టి తన తమ్ముడు కేసినేని చిన్నకి తెలుగుదేశం నాయకత్వం ప్రాముఖ్యత ఇవ్వడం పట్ల కేశినేని నాని కినుకోవహించారని వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. తిరువూరు ఇంచార్జ్ నియోజక వర్గంలో వేసిన డోర్ పోస్టర్లలో చంద్రబాబు లోకేష్ ఫోటోలతో పాటు కేశినేని నాని ప్లేస్లో కేసు నేను చిన్ని ఫోటో ఉండటం నాని అనుచరులకు ఆగ్రహం తెప్పించిందని కొన్ని గొడవలు కూడా అయ్యాయని తెలుస్తుంది. ఇలా ఒక్కొక్కటిగా తనకు వ్యతిరేకంగా పరిణామాలు జరగడం పట్ల కేశినేని నాని కూడా ఆగ్రహంతో ఉన్నట్లుగా తెలుస్తుంది. ఇప్పుడు ఆగ్రహ జ్వాలలకు మరింత ఆజ్యం పోసేటట్టుగాకేశినేని చిన్ని చేసిన కొన్ని వ్యాఖ్యలు ఇప్పుడు నియోజకవర్గంలో హాట్ టాపిక్గా మారాయి. చంద్రబాబు టిక్కెట్ ఇచ్చిన వాళ్ళే పోటీ చేస్తారని టీడీపీ అధినాయకత్వానిదే తుది నిర్ణయం అని చంద్రబాబు ఆజ్ఞలను శిరసావహించే సైనికులమని ఆయన చెప్పుకొచ్చారు. ఎవరికి టికెట్ ఇచ్చినా గెలుస్తామని విజయం మాదే అంటూ ఆయన ధీమా వ్యక్తం చేశారు. విభేదాలు ఉన్నప్పటికీ పార్టీ క్రమ శిక్షణ మాత్రం తప్పకుండా పనిచేస్తామని ఆయన తెలిపారు. అదృష్టాన్ని వదులుకునే పరిస్థితుల్లో లేము కాబట్టి పార్టీ అధినేత ఎవరికి టికెట్ ఇస్తే వాళ్ళే పోటీ చేస్తామని ఈసందర్భంగా చెప్పుకొచ్చారు నియోజకవర్గాల వారీగా ఆశావహులు పెరిగిపోవడం మరోపక్క జనసేనతో పొత్తు పెట్టుకుంటే కనుక కొన్ని సీట్లు జనసేన కు ఇవ్వాల్సి ఉన్నందున మరి రెబుల్స్ని బుజ్జగించడం పార్టీకి పెద్ద తలపోటుగా మారే అవకాశం కనపడుతుంది. దీంతో అప్పటికప్పుడు హడావుడి కంటే ఇప్పటినుంచే ఆశావాహులు సోషల్ మీడియాలో యాక్టీవ్గా మారితే మేలని సలహా ఇస్తున్నారు.

సుంకం తగ్గింపు

న్యూఢిల్లీ, జూన్ 25: ప్రధాని మోదీ అమెరికా పర్యటన అనంతరం భారత్ కీలక నిర్ణయం తీసుకుంది. అమెరికా నుంచి దిగుమతి చేసుకునే ఎనిమిది ఉత్పత్తులపై గతంలో విధించిన అదనపు సుంకాన్ని తగ్గించాలని నిర్ణయించినట్లు కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. తాజాగా ఇరు దేశాల మధ్య జరిగిన ఒప్పందంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకుంది. ప్రధాని మోదీ అమెరికా పర్యటన సందర్భంగా ఇరు దేశాలు ఆరు ప్రపంచ వాణిజ్య సంస్థ వివాదాలను పరిష్కరించుకోవడంతోపాటు, ప్రతీకార సుంకాలను తొలగించాలని నిర్ణయించాయి. 2018లో ఉక్కు ఉత్పత్తులపై 25 శాతం, అల్యూమినియం ఉత్పత్తులపై 10 శాతం దిగుమతి పన్ను విధిస్తూ అమెరికా నిర్ణయం తీసుకుంది. దీంతో 2019 జూన్ 28న అమెరికన్ ఉత్పత్తులపై కస్టమ్ సుంకాన్ని భారత్ పెంచింది. తాజా ఒప్పందం నేపథ్యంలో అమెరికా నుంచి దిగుమతి చేసుకునే శెనగలు, కొన్ని రకాల పప్పుధాన్యాలు, బాదం, వాల్నట్స్, యాపిల్స్, బోరిక్ యాసిడ్, డయాగ్నస్టిక్ రీజెంట్ ఉత్పత్తులపై సుంకాన్ని భారత్ తగ్గించనున్నట్టు తెలిపింది. మోస్ట్ ఫేవర్డ్ నేషన్ హోదాలో భాగంగా ఈ నిర్ణయం తీసుకుంది. రాబోయే మూడు నెలల్లో ఈ సుంకాలు తగ్గనున్నాయి. వాషింగ్టన్ నుంచి యాపిల్స్ అధికంగా ఎగుమతి అయ్యే దేశాల్లో భారత్ది రెండో స్థానం. ప్రధాని మోదీ పర్యటనలో అమెరికా ఉత్పత్తులపై సుంకాన్ని తగ్గించాలని జరిగిన ఒప్పందంపై అమెరికా చట్టసభ సభ్యులు, పారిశ్రామికవర్గాలు స్వాగతించాయి. అమెరికాకు భారత్ అతిపెద్ద వ్యాపార భాగస్వామిగా ఉంది. 2021-22లో ఇరు దేశాల మధ్య 119.5 బిలియన్ డాలర్ల వ్యాపారం జరగ్గా.. 2022-23లో ఆ విలువ 128.8 బిలియన్ డాలర్లకు పెరిగింది. భారత్ నిర్ణయం కారణంగా వాషింగ్టన్లోని సుమారు 1400 మందికిపైగా యాపిల్ పెంపకందారులకు లబ్ధి చేకూరుతుందని, ఈ వ్యాపారం విలువ 120 మిలియన్ డాలర్లుగా ఉంటుందని డెమోక్రటిక్ పార్టీ నాయకుడు కాంట్వెల్ తెలిపారు.

శ్రీశైలం దేవస్థానంలో ఆర్జిత సేవలు

శ్రీశైలం, జూన్ 25 (మనం న్యూస్) : జూలైలో శ్రీశైలం దేవస్థానంలో అర్జిత సేవలు, శ్రీ స్వామి వారి స్పర్శ దర్శనం టికెట్లు ఆన్ లైన్లో విడుదల చేశారు. ఈ టికెట్లను భక్తులు దేవస్థానం వెబ్ సైట్ www.srisailadevastanam.org ద్వారా ముందస్తుగా పొందొచ్చు. వారాంతపు రోజులు, సెలవు రోజులు, సోమవారం వంటి పర్వది నాల్లో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. ఈ రోజుల్లో ఆన్ లైన్ ద్వారా టికెట్లు దొరకని భక్తులు టికెట్ అందుబాటులో ఉండే మంగళ, బుధ, గురు, శుక్రవారాల్లో ఆయా టికెట్లు పొందొచ్చు. భక్తుల సౌకర్యార్థం. టికెట్ల లభ్యతను బట్టి ప్రారంభ సమయానికి గంట ముందే భక్తులు ఆన్లైన్లో టికెట్లు పొందే అవకాశం కల్పిస్తున్నట్లు ఈఓ లవన్న తెలిపారు. శ్రీ స్వామి వారి స్పర్శ దర్శనం, శ్రీ స్వామి వార్ల గర్భాలయ అభిషేకం, సామూహిక అభిషేకాలు, కుంకుమార్చనలు, గణపతి హోమం, రుద్ర హోమం, మృత్యుంజయ హోమం, చండీ హోమం, శ్రీ వల్లి దేవసేనా సమేత సుబ్రహ్మణ్యస్వామి కల్యాణం, శ్రీ స్వామి అమ్మవార్ల కల్యాణం, శ్రీ వృద్ధ మల్లిఖార్జున స్వామి వార్ల అభిషేకం, సర్పదోష నివారణ పూజ తదితర అర్జిత సేవా టికెట్లను భక్తులు ఆన్లైన్లో పొందొచ్చు. ఆయా సేవా టికెట్లు పొందిన భక్తులు విధిగా ఆన్ లైన్ ద్వారా పొందిన టికెట్ ప్రతి, ఆధార్ కార్డు ఒరిజినల్ లేదా జిరాక్స్ ప్రతి తప్పనిసరిగా వెంట తెచ్చుకోవాలని ఈఓ లవన్న కోరారు. ఆయా సేవా టికెట్లు స్కానింగ్ చేసి సంబంధిత టికెట్లను ఆధార్ గుర్తింపు కార్డులతో సరి చూసిన తర్వాతే భక్తులను ఆయా అర్జిత సేవలకు అనుమతిస్తామని తెలిపారు. కనుక అర్జిత సేవలు జరిపించే భక్తులు, ఆయా అర్జిత సేవలు, స్పర్శ దర్శనం టికెట్ల లభ్యతకు అనుగుణంగా శ్రీశైల యాత్ర రూపొందించుకోవాలని తెలిపారు. ఇక ప్రతి రోజూ ఉదయం 4.30 గంటల నుంచి మొదలయ్యే ఉచిత స్పర్శ దర్శనం యథావిధిగా కొనసాగుతుంది. వారంలో నాలుగు రోజులు అనగా మంగళ, బుధ, గురు, శుక్ర వారాల్లో మధ్యాహ్నం రెండు గంటల నుంచి నాలుగు గంటల వరకు భక్తులకు ఉచితంగా కల్పించే స్పర్శ దర్శనం యథావిధిగా కొనసాగుతుంది. రూ.150 రుసుముతో శీఘ్ర దర్శనం, రూ.300లతో అతి శీఘ్ర దర్శనం టికెట్లు ఆన్ లైన్ తోపాటు కరెంట్ బుకింగ్ ద్వారా కూడా పొందొచ్చు. వీటిల్లో 30 శాతం ఆన్ లైన్ లో ఇస్తుండగా, మిగతా 70 శాతం టికెట్లు కరంట్ బుకింగ్ లో విక్రయిస్తున్నారు.

శ్రీశైలంలో గోవులకు టీకాలు

శ్రీశైలం దేవస్థానంలో నిర్వహిస్తున్న గో సంరక్షణ శాలలో గోవులకు ఆదివారం వ్యాధి నిరోధక టీకాలు వేశారు. సోమవారం కూడా టీకా కార్యక్రమం కొనసాగుతుందని దేవస్థానం ఈఓ ఎస్ లవన్న తెలిపారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులను బట్టి గోవులకు వచ్చే సీజనల్ వ్యాధులు గొంతు వాపు వ్యాధి, జబ్బవాపు వ్యాధి రాకుండా హెచ్ఎస్బీక్యూ టీకాలు వేస్తున్నారు. గోశాలతోపాటు ఆలయ ప్రాంగణంలోని శ్రీ గోకులంలో గల మొత్తం 800కి పైగా గోవులు, పెయ్య దూడలు, కోడెదూడలకు టీకాలు వేస్తున్నారు. నాలుగు నెలల కంటే ఎక్కువ వయస్సు గల దూడలకు టీకాలు వేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గోశాల పర్యవేక్షకులు బీ.శ్రీనివాసులు, గుమస్తా బీ హనుమంతు, వెటర్నరీ అసిస్టెంట్లు జయరాముడు, నాగన్న, మనిషా తదితరులు పాల్గొన్నారు.

రాజీనామా చేసి పోటీకి సిద్ధమా

(మొదటిపేజీ తరువాయి)

తాను కూడా రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచానని పేర్కొన్నారు. బచ్చా అంటున్న తనతోనే పోటీ చేయాలని డిమాండ్ చేశారు. టికెట్ తెచ్చుకునే సత్తా ఉంటే.. వచ్చి తనతో పోటీ చేయాలన్నారు. నెల్లూరు నుంచి పోటీ చేయాలనే కోరిక ఉందని ఆనం చెప్పారని.. ఎక్కడి నుంచి ఆయన రాజకీయం ప్రారంభించాడో, అక్కడే ఆయన రాజకీయాన్ని ముగించేస్తానని ఛాలెంజ్ చేశారు. గత ఎన్నికల్లో జగన్ భిక్ష వల్లే ఎమ్మెల్యే అయిన ఆనం.. ఇప్పుడు ఆయననే తిడుతున్నారని మండిపడ్డారు. రాజకీయంగా పెద్ద పెద్ద కుటుంబాలకు చెందిన నేతలు, ఒకసారి కూడా గెలవని టీడీపీ నేత ముందు చేతులు కట్టుకొని నిలబడుతున్నారని వ్యాఖ్యానించారు. పప్పు, పులకేసి అని ప్రజలు పిలిచే ఆ నేత స్థాయి కంటే.. తన స్థాయే పెద్దదన్నారు. అంతకుముందు.. ఇకపై అనిల్ ఆట ఏంటో చూపిస్తానంటూ ప్రత్యర్థులకు అనిల్ కుమార్ సవాల్ విసిరారు. పిల్లాడిగా ఉన్నప్పుడే ఓ పెద్ద కుటుంబాన్ని నామరూపాలు లేకుండా చేశానని, ఇకపై అనిల్ సత్తా ఏంటో చూపిస్తానని ఆగ్రహంతో ఊగిపోయారు. పార్టీ మారుతున్నట్టు వస్తున్న ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదని, ఎవరెన్ని కుట్రలు చేసినా తనను జగన్కు దూరం చేయలేనని తేల్చి చెప్పారు. తన గుండె కోస్తే, అందులోనూ జగన్ బ్లడ్ ఉంటుందన్నారు. జగన్కు తాను మిలిటెంట్ స్కాడ్ లాంటోడిని, తన కంఠంలో ఊపిరి ఉన్నంతవరకూ జగన్తోనే ఉంటానని స్పష్టం చేశారు.

28న నాలుగో విడత అమ్మ ఒడి

(మొదటిపేజీ తరువాయి)

నుంచి ముఖ్యమంత్రి బయలుదేరనున్నారు. 10 గంటలకు చినమేరంగి పాలిటెక్నిక్ కళాశాల హెలీప్యాడ్కు సీఎం చేరుకోనున్నారు. కురుపాం బహిరంగ సభ వద్దకు చేరుకుని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. అనంతరం జగనన్న అమ్మ ఒడి పథకం నాలుగో ఏడాది నిధులు విడుదల చేయనున్నారు. కురుపాం నియోజకవర్గ పర్యటన నేపథ్యంలో ఇప్పటికే దాసరిపేట దగ్గర ఉన్న ఓ ప్రైవేటు పాఠశాల సమీపంలో సభా స్థలాన్ని అధికారులు సిద్ధం చేశారు. వాహనాలకు పార్కింగ్, హెలిప్యాడ్ స్థలాన్ని పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, కలెక్టర్ నిషాంత్కుమార్ పరిశీలించారు. ఏర్పాట్లపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.

త్వరలోనే మూల్యం చెల్లించక తప్పదు

(మొదటిపేజీ తరువాయి)

తెలివైనవారని, ఎవర్ని ఎక్కడ కట్టడి చేయాలో వాళ్లకు తెలుసన్నారు. ప్రభుత్వం చేస్తున్న తప్పులను ప్రజలకు తెలియచెప్పేందుకే పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో అనైతిక పాలన, దోపిడి జరుగుతోందన్నారు. త్వరలోనే దీనికి మూల్యం చెల్లించుకోవాలని హెచ్చరించారు. టీడీపీకి చెందిన ముగ్గురు శాసనసభ్యులను వైసీపీ వైపు తిప్పుకున్నారన్న ఆనం.. ఆ ముగ్గురి చేత రాజీనామా చేయించారా? అని నిలదీశారు. అక్రమ సంపాదనకు వారిని అడ్డుపెట్టుకున్నారని ఆరోపించారు. మొదట ఆ ముగ్గురు టీడీపీ ఎమ్మెల్యేల చేత రాజీనామా చేయించాలని, ఆ తర్వాత తమని అడగాలని డిమాండ్ చేశారు. ఇంకా ఏడాది అధికారం ఉన్నా, వద్దని తాను బయటకు వచ్చానన్నారు. తాను గతంలో నెల్లూరు, రాపూరు, ఆత్మకూరు,

వాస్తవాలు గ్రహించకపోతే చంద్రబాబు, పవన్ కల్యాణ్ మరింత పతనం కావడం ఖాయం

- ఏ-గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి

తిరుపతి,జూన్ 25, మనం న్యూస్: తిరుపతి నగర పాలక సంస్థ 21 వ డివిజన్ లో ఆదివారం ఉదయం తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. గడప గడప కార్యక్రమంలో భూమన కరుణాకర రెడ్డికి అపూర్వ స్వాగతం లభించింది. ఈ సందర్భంగా భూమన కరుణాకర రెడ్డి మీడియా ప్రతినిధులతో మాట్లాడారు.జగనన్న ప్రభుత్వం తమ జీవితాల్లో వెలుగులు నింపడానికి కావల్సిన ప్రతి మేలూ చేస్తోందని ప్రజలు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని భూమన కరుణాకర రెడ్డి అన్నారు. ఏ ఒక్కటైనా చేయలేదన్న అసంతృప్తి ఏ ఒక్కరిలోనూ కనపడ లేదన్నారు. ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు, ఆయనతో పాటు పవన్ కళ్యాణ్ చేస్తున్న విమర్శలకు, వాస్తవాలకు ఎంతో తేడా ఉందన్నారు. ఈ వాస్తవాన్ని గ్రహించకపోతే ఆ ఇద్దరూ మరింతగా పతనం కావడం ఖాయమని భూమన హెచ్చరించారు. జగనన్న చేసిన, చేస్తున్న పనుల కారణంగా జగన్నపై ప్రజల్లో నమ్మకం, విశ్వాసాలు పెరిగాయన్నారు. జగనన్న పట్ల కృతజ్ఞత చూపాలన్న తపన వాళ్ళల్లో కనపడుతోందన్నారు.పనిగట్టుకుని విమర్శించే చంద్రబాబు నాయుడు ముఠాకి గుణపాఠం చెప్పాలన్న పట్టుదల ప్రజల్లో బలంగా ఉందని తెలిపారు. ప్రతి ఇల్లు కూడా జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలతో సంతోషంలో మునిగితేలుతోందని చెప్పారు. ముఖ్యంగా పేద వర్గాలు నివసిస్తున్న ఇళ్లల్లో ఆనందం మరింతగా వెల్లివిరుస్తోందని వివరించారు. ధనవంతులు, పెత్తందారుల వైపున ఉన్న చంద్రబాబు నాయుడుకు, ఆయనకు మద్దతు ఇస్తున్న పవన్ కళ్యాణ్ కి పేదల కష్టాలను పట్టించుకునే మనస్సు లేదని భూమన విమర్శించారు. పేదల పక్షాన నిలబడే తత్వం ఉన్న జగనన్న పట్ల ఆ పెత్తందారుల వైపున నిలబడే వాళ్లకు వ్యతిరేక భావన కనపడటం పెద్దఆశ్చర్యం కాదని అభిప్రాయపడ్డారు. పేదల పక్షాన నిలబడడాన్ని ఆచరణలో చూపిస్తున్న కారణంగా పేద ప్రజల జీవితాల్లో గణనీయమైన మార్పు వచ్చిందని, ఇది అక్షర సత్యమని భూమన పేర్కొన్నారు ఎన్ని విమర్శలు ఎదురైనా 80శాతం ఉన్న పేదల పక్షానే జగనన్న నిలబడతారని భూమన పునరుద్ఘాటించారు.

వేడుకగా శ్రీ కాలభైరవుని ఆలయ మహా కుంభాభిషేకం

శ్రీకాళహస్తి, జూన్ 25, మనం న్యూస్: శ్రీకాళహస్తిస్వారదేవస్థానం అనుబంధ ఆలయశీ కైలాస గిరిలో వెలసిన కాలభైరవుస్వామి ఆలయానికి ఆదివారం కుంబాభిషేకశీ నిర్వహించారు. శ్రీ కాలభైరవ స్వామి ఆలయ మహాకుంభాభిషేకం శాస్త్ర యుక్తంగా చేపట్టారు. ఆలయ మహా కుంభాభిషేకం జరిపి 12 ఏళ్ల పైగా కావడంతో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, ధర్మకర్త ల మండలి లో తీర్మానం చేసి, శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి సహకారంతో ఆలయ ఆధునీకరణ జీర్ణోదరణ పనులను చేపట్టారు. శ్రీ కాలభైరవ స్వామి మరియు శ్రీ వీరభద్ర స్వామిదేవాలయాలకి ,సుమారురూ 40 లక్షలు వెచ్చించి ఆలయలు ఆధునీకరణ పనులు నిర్వహించారు. ఆదివారం ఆలయ మహా కుంభాభిషేకం చేపట్టారు. ఆలయ ప్రధాన అర్చకులు స్వామినాథన్ గురుకుల్ ఆధ్వర్యంలో వేద పండితులు కలశ స్థాపన పూజలు జరిపి, హోమ పూజలు శాస్త్ర యుక్తంగా జరిపారు. అనంతరం ప్రధాన కలశ జలాలను తీసుకువెళ్లి ఆలయ శిఖర కలశానికి అభిషేకాలు వేద మంత్రోచ్చరణలు నడుమ నిర్వహించారు. అనంతరం శ్రీ కాలభైరవ స్వామి కి ప్రధాన కలశ జలాలతో విశేష అభిషేకాలు జరిపారు. స్వామి వారికి విశిష్ట దివ్య అలంకారాలు చేసి, దూపదీప నైవేద్యాలు నివేదించి పూర్ణ హారతులు సమర్పించారు.అదేవిదంగా నే శ్రీకాళహస్తి ఆలయ గాలిగోపురం సమీపంలో వెలిసి ఉన్న శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయ మహాకుంభాభిషేకం శాస్త్ర యుక్తంగా జరిపారు. ఆలయ శిఖర కలశానికి, స్వామి అమ్మవార్లకు కలశ జలాలతో విశేష అభిషేక పూజలు శాస్త్ర యుక్తంగా నిర్వహించారు.కార్యక్రమంలో అంజూరు తారక శ్రీనివాసులు దంపతులు,ఆలయ ఎజిక్యూటివ్ ఇంజనీర్ నూక రత్నం, పాలకమండి సభ్యులు బుల్లెట్ జై శ్యామ్, కొండూరు సునీత, రమాప్రభ, లక్ష్మి, ప్రత్యేక ఆహ్వాన సభ్యులు శ్రీదేవి, అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున్ ప్రసాద్, డి ఈ శ్రీనివాసులు, సూపర్డెంట్ శ్రీహరి, ఏ ఈ పవన్ కుమార్, దేవస్థాన ప్రధాన అర్చకులు సంబంధం గురుకుల్, కరుణాకర్ గురుకుల్, అభిషేక గురుకుల్, నిరంజన్ గురుకుల్, వేద పండితులు అర్ధగిరి, పరిచారకులు గోవింద శర్మ, రాకేష్ శర్మ, మోహన్ శర్మ, అప్పాజీ శర్మ, మరియు దేవస్థాన సిబ్బంది సుదర్శన్ రెడ్డి, పసుపులేటి కామేశ్వరరావు, యోగి, మరియు పట్టణ ప్రముఖులు, లక్ష్మీపతి, పాలమంగ రవి, తదితరులు పాల్గొన్నారు.

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి సన్నిధిలో చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి

కాణిపాకం, జూన్ 25, మనం న్యూస్: శ్రీ స్వామివారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాటు చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేసిన దేవస్థానం చైర్మన్ మోహన్ రెడ్డి, మరియు ఈవో వెంకటేశు . ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు,సూపర్డెంట్ రంగస్వామి, టెంపుల్ ఇన్స్పెక్టర్ సురేష్,స్థానికనాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు ఉన్నారు.

స్వయంభు వరసిద్ధి వినాయక స్వామివారి గో సంరక్షణ ట్రస్టుకు రూ.లక్ష విరాళం

కాణిపాకం, జూన్ 25, మనం న్యూస్ : శ్రీ స్వామి వారి దేవ స్థానం గో సంరక్షణ ట్రస్ట్‌కి విరాళం - 1,00,116/- రూపాయలు, దాత - శ్రీ జాహ్నవి , వారి కుటుంబ సభ్యులు, హుబ్లీ, కర్ణాటక వాస్తవ్యులు, వీరికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేసిన టెంపుల్ ఇన్‌స్పెక్టర్ బాబు, తదితరులు ఉన్నారు.

పేదవాడి ఆకలి తీర్చేది అన్నా క్యాంటీన్

- వారపు సంతలో అన్నదానం చేస్తున్న టిడిపి నాయకులు

చంద్రగిరి, జూన్ 25, మనం న్యూస్ : చంద్రగిరి వారపు సంతలో రైతులు మరియు వచ్చిన ప్రజలకు అన్నా క్యాంటీన్ పేరుతో ప్రతి ఆదివారం తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఆదివారం తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటు చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆదేశాల మేరకు చంద్రగిరి మండల నాయకులు ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్ ద్వారా పేదవాడి ఆకలి తీరుస్తున్నారు. ముందుగా టిడిపి నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారపు సంతకు వచ్చిన రైతులు, ప్రజలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిరుపేదల ఆకలి తీరుస్తున్న అన్నా క్యాంటీన్ పథకాన్ని తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈసారి రాష్ట్రం లో సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలిచి, నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి చేద్దామని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌస్ బాషా, సింగ్ సుధా, లంకెళ్ల లలిత, ప్రవీణ్ రాయల్, సక్కూరు ధనుంజయ రెడ్డి, డిష్ గోపి, హుస్సేన్, సీనియర్ నాయకులు రమేష్ రెడ్డి, మన్సూర్, మంగాపురం భాస్కర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

త్రైత సిద్ధాంత ఇందూ ధర్మ ప్రచారం

బంగారుపాలెం, జూన్ 25, మనం న్యూస్: బంగారుపాలెం మండలంలోని గొల్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలో భగవద్గీత పై ప్రచార కార్యక్రమం నిర్వహించారు.ప్రస్తుత ఆషాడ మాసం లో వస్తున్న గురు పౌర్ణమి ని పురస్కరించుకునిత్రైత సిద్ధాంతం- ప్రబోధ సేవా సమితి బంగారు పాళ్యం 2 కమిటీ సభ్యులఆధ్వర్యంలో ఆదివారంబంగారు పాళ్యం మండలం లోని గొల్లపల్లి గ్రామం లోత్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం నిర్వహించారు.గురువు గుణాతీతుడు అలాగే రూపవర్జితుడు , గుణముల మలినం లేదు అలాగే రూపంలేదు కాబట్టి గురు అన్నారు ఇంకాగుండ్రము అను పదము నుండి పుట్టిన పదమే గురువు అని చెప్పవచ్చు ఆది మద్యాంత రహితుడైన పరమాత్మ భూమి పై భగవంతుడు (శ్రీకృష్ణుడు) గా జన్మిస్తే ఆయనను గురువు అని అంటాము పూర్వము గురువు గుండ్రాయి లాంటి వాడు సామెత గా అనెడి వారు, ఆది అంతము లేని గుండ్రాయి కూడా మొదలు చివర అనేవి ఉండవు కాబట్టి అలా పోల్చారు దేవుడే మనిషి జన్మిస్తే ఆయనను మాత్రమే గురువు అని అనాలి ఆషాడ మాసం లో చంద్రుడు గుండ్రం గా పెద్ద గా ఉండుట వలన గురు పౌర్ణమి గా నిర్ణయించి సాక్షాత్తు శ్రీ కృష్ణుడు ని జగద్గురువు గా భావించి గురు పూజ చెయ్యాలి అని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో త్రైత సిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి బంగారు పాళ్యం2 కమిటీ అధ్యక్షులు ధనుంజయ గారు, మునిరత్నం, ఛటర్జీ, ఈశ్వర్, ధర్మేష్, కిరణ్, కిట్టు, లత, రోహిత, విమలమ్మ, నాగమ్మ, లలిత, చాముండేశ్వరి, ఆర్. సరళదేవి, శాంతమ్మ, చిట్టెమ్మ,తదితర సభ్యులు పాల్గొన్నారు

తరలి రండి.. మొరుసు కాపులారా

- బి.కొత్తకోటలో రేపు కెంపేగౌడ జయంతి వేడుకలు

కురబలకోట , జూన్ 25, మనం న్యూస్ : అన్నమయ్య జిల్లా బి. కొత్తకోటలో ఈనెల 27వ తేదీ మంగళవారం అలనాటి విజయనగర సామ్రాజ్య సామంత రాజు, బెంగళూరు మహానగర నిర్మాత, దీశాలి మొరుసు కాపు(వక్కలిగ) తెగకు చెందిన కెంపే గౌడ 514 వ జయంతి వేడుకలను తంబళ్లపల్లి నియోజకవర్గం మొరుసు కాపు రెడ్డి (వక్కలిగ గౌడ) సామాజిక వర్గం ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టడం జరిగిందనీ ఈ కార్యక్రమాన్ని నియోజక వర్గం లోని ప్రతి మొరుసు కాపు కుటుంబ సభ్యులు స్వచ్ఛందంగా హాజరై విజయవంతం చేయాలని నియోజకవర్గ మొరుసుకాపు సంఘ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఆదివారం బి. కొత్త కోటలో వారు విలేకరులతో మాట్లాడుతూ 27 వ తేది 6వ నెల 1510వ సంవత్సరం జన్మించిన మొరుసుకాపు రెడ్డి (వక్కలిగ గౌడ) సామాజిక వర్గానికి చెందిన కెంపే గౌడ జీవిత చరిత్ర భావితరాల వారికి మార్గదర్శనం ,స్ఫూర్తి దాయక మన్నారు. విజయనగర సామంత రాజుగా తీసుకున్న నిర్ణయాలు పరిపాలన దక్షిత ఆనాటి ప్రజల నుంచి విశేషమైన ఆదరణ గౌరవం లభించిందనీ కొనియాడారు. ఆయన చేసిన సేవలను, పాలన పరంగా తీసుకున్న నిర్ణయాలను పరిపాలన దక్షతను భావితరాలకు తెలియజేస్తున్నారన్నారు. ఆయన పేరిట బెంగళూరు మహానగరం ఏర్పడిందన్నారు. కెంపెగౌడ బస్ స్టేషన్, కెంపెగౌడ రైల్వే స్టేషన్ ,కెంపె గౌడ అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటు చేశారని తెలియజేశారు. ఈ మధ్యకాలంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ బెంగళూరు మహానగరంలో అతిపెద్ద కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు ,జాతికి అంకితం చేశారనీ అన్నారు. ఈనాటి మన తరాల వారు ఆయన జీవిత చరిత్రను తెలుసుకొని మననం చేసుకొని, ఆయన స్ఫూర్తితో ముందుకెళ్లే ప్రయత్నం చేసి భావితరాల వారికి మార్గదర్శకులు కావాలన్నారు. అటువంటి మహోన్నతమైనవ్యక్తి మొరుసు కాపు (వక్కలిగ గౌడ) సామాజిక వర్గ కుటుంబంలో జన్మించడం మనందరికీ కూడా గర్వకారణం అని అన్నారు. అంతటి గొప్పమహనీయుని స్మరించుకుంటూ ఆయన పుట్టిన రోజు వేడుకలు తంబళ్లపల్లి నియోజకవర్గం మొరుసు కాపు కాపు రెడ్డి (వక్కలిగ గౌడ) కుటుంబ సభ్యులు జరుపడం గర్వకారణమన్నారు .కాబట్టి ఈ నెల 27 వ తేదీన తంబళ్లపల్లె నియోజకవర్గం బి.కొత్తకోటలో జరిగే ఆ మహనీయుని జయంతి వేడుకలకు హాజరై, నివాళులర్పించి ఆయన చూపిన మార్గంలో పయనించేలా భావితరాలను సిద్ధం చేయాలని పిలుపునిస్తూ అందరికీ పేరుపేరునా ఆహ్వానిస్తున్నామన్నారు. బైక్ ర్యాలీ, ఆత్మీయ సమావేశం వుంటుందని తెలియజేశారు. ఈ సమావేశంలో మురుసు కాపు నాయకులు ఎన్నారై కదిరి నాయన కోట జయచంద్ర రెడ్డి, ఎంఎన్ చంద్రశేఖర్ రెడ్డి, పి. శ్రీనాథ్ రెడ్డి ,మస్తాన్ రెడ్డి, మార్కురి ఆంజనేయ రెడ్డి గిరిధర్ రెడ్డి, శివా రెడ్డి, రెడ్డప్ప రెడ్డి ,నరసింహారెడ్డి ,లోక నాథ్ రెడ్డి, జయ భారత్ రెడ్డి, మా ధవరెడ్డి, భయ్యా రెడ్డి ,రమేష్ రెడ్డి, శంకర్ రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా మనోహర్ జన్మదిన వేడుకలు

కుప్పం, జూన్ 25, మనం న్యూస్: కుప్పం మునిసిపాలిటి కి సంభందించి టీడీపీ నాయకులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యక్తిగత కార్యదర్శి మనోహర్ జన్మదిన సంద ర్భం గా వారి స్వగృహంలో దుస్యాలువ కప్పి కేక్ కట్ చేసి పుట్టినరోజు ఘ నంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు, పాల్గొన్నారు

అనుమతులు లేకుండా అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేయరాదు

- సిఐ రియాజ్ అహ్మద్

రామకుప్పం, జూన్ 25, మనం న్యూస్ : రామకుప్పంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఎం. ఆర్పీస్. మరియు బాస్ సంఘాలు టిడిపి ఆధ్వ ర్యంలో నేడు ఉదయం అనుమతులు లేకుండా ధర్నాచేయ రాదని కుప్పం రూరల్ సి. ఐ రియాజ్ అహ్మద్ ఆదివారం ప్రకటన ద్వారా తెలిపారు అంబే ద్కర్ విగ్రహం ఎదుట ధర్నా మరియు నిరసన కార్యక్రమం చేస్తున్నా రని మాకు ముందస్తు సమాచారం రాబడినది. కావున రామకుప్పం అంబేద్కర్ విగ్రహం వద్ద పోలీస్ రెవెన్యూ యాక్టి ఉన్నందున ఎటు వంటి ధర్నాకార్యక్రమాలు నిర్వహించడానికి అనుమ తులు లేదన్నారు ఎం. ఆర్పీస్. బాస్ సంఘాలు వారు సంబంధిత అధి కారులు వద్ద నుండి ఎలాంటి అనుమతులు లేనందున ధర్నా లేదా నిరసన కార్య క్రమం నిర్వహించినచో చట్టపరమైన చర్యలు తీసుకో బడుతుం దన్నారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

కుప్పం, జూన్ 25, మనం న్యూస్: గుడిపల్లి మండలం చీకటి పల్లి గ్రామపంచాయతీ నందు చీకటిపల్లి ఎస్సీ కాలనీ నందు తోటి మునుస్వామి భార్య తిమ్మక్క ఆదివారం స్వర్గస్తులైనారు మట్టి ఖర్చులకు గాను తిమ్మక్క కుమార్తె పార్వతీ గారి దగ్గర మట్టి ఖర్చులకు తెలుగుదేశం పార్టీ తరపున పదివేల రూపాయలు ఆర్థిక సహాయము అందించ డమైనది ఈ కార్యక్రమంలో పంచాయతీ పార్టీ అధ్యక్షులు సి విజయ్ కుమార్ పంచాయతీ సర్పంచ్ ఏ నారాయణ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎల్ రామయ్య , యూత్ అధ్యక్షులు సుబ్బుతదితరులు టీడీపీ నాయకులు పాల్గొన్నారు

రేపు డయల్ యువర్ స్విమ్స్

తిరుపతి, జూన్ 25, మనం న్యూస్ : శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ స్విమ్స్ హాస్పిటల్ తిరుపతి నందు డయల్ యువర్ స్విమ్స్ కార్యక్రమం మంగళవారం ఉదయం 9.30 గంనుండి 10.30 గం వరకుస్విమ్స్ కమిటీ హాల్ నందు నిర్వహించనున్నట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్. రామ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ సంచాలకులు ఉపకులపతి డాక్టర్ బి. వెంగమ్మ పాల్గొంటారని స్విమ్స్ హాస్పిటల్ పై మీ అభిప్రాయాలు, సలహాలు, సూచనలు, సందేహాలు , ఈ ఫోన్ ఇన్ కార్యక్రమం ద్వారా నేరుగా డైరెక్టర్ తో మాట్లాడవచ్చునని డా.రామ్ తెలియజేశారు. ఇక పై ఈ కార్యక్రమం ప్రతినెల చివరి మంగళవారం జరుగుతుందని తెలియజేశారు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 0877-2246188

చంద్రగిరిలో సిఐ రాజశేఖర్‌ను కలిసిన వైకాపా నాయకులు

చంద్రగిరి, జూన్ 25, మనం న్యూస్ : కొత్తగా వచ్చిన సీఐ రాజశేఖర్ చంద్రగిరి పోలీస్ స్టేషన్‌లో పదవి బాధ్యతలు స్వీకరించారు. శనివారం సాయంత్రం ఎంపీటీసీ మాధవరెడ్డి మరియు విద్యార్థి విభాగ మండల అధ్యక్షుడు సూరి సిఐ రాజశేఖర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పరిచయం చేసుకున్నారు. ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి, దుశ్శాలవతో ఘనంగా సన్మానించారు.

మదనపల్లి పట్టణ ప్రజలకు అనుగుణంగా నగరవనం

- రూ. 2కోట్లు కేంద్ర, రాష్ట్ర నిధులతో అభివృద్ధి
- బసినికొండ నగరవణంలో మొక్కలు నాటిన రాష్ట్ర అటవీశాఖ ప్రధమ పరిరక్షణ అధికారి మదన్ మోహన్ రెడ్డి

మదనపల్లి క్రైమ్, జూన్ 25, మనం న్యూస్ : రూ. 2 కోట్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ నగరవనం నిధులు వెచ్చించి మొదట విడత మదనపల్లి బసినికొండలో నగరవణాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు రాష్ట్ర అటవీ శాఖ ప్రధమ పరిరక్షణ వివిధ దళాధిపతి డా.మదన్ మోహన్ రెడ్డి (హెచ్ డి ఎఫ్ ఎఫ్) తెలిపారు. అన్నమయ్య జిల్లా, మదనపల్లి తంబళ్లపల్లి నియోజకవర్గంలో ఆదివారం ఆయన పర్యటించారు. మొదట మదనపల్లి బసినికొండలోని నగరవనంలో పగడ, వేప, బ్రహ్మ నాడి మొక్కలను నాటారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో మదన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నగరవనాలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే అన్నమయ్య జిల్లాలో మొదటి విడతగా రెండు కోట్ల నిధులతో మదనపల్లి బసినికొండలో నగర వనాన్ని అన్ని రకాల హంగులు, సౌకర్యాలతో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ పట్టణ ప్రజలకు ఆహ్లాదాన్ని ఆనందాన్ని, పకృతి అందాలు ఉట్టిపడేలా పార్కులు ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే యోగా కేంద్రం, ఔట్ డోర్ జిమ్, వాకింగ్ ట్రాక్, పిల్లల ఆట వస్తువులు, రెస్టారెంట్లు, విశ్రాంతిభవనాలు, కార్తీక బోజనాల కోసం కాన్ఫరెన్స్ హాలు తదితరాలను ఏర్పాటు చేస్తున్న ట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో హెచ్ ఓ ఎఫ్ ఎఫ్ వెంట తిరుపతి సర్కిల్ సీసీఎఫ్ నాగేశ్వరరావు, అన్నమయ్య జిల్లా డీఎఫ్ఓ వివేక్, సబ్ డీఎఫ్ఓ అనురాగమీన, ఫారెస్ట్ ఆఫీసర్ మదన్, ప్రకాష్ చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళుతున్న సీఐ నరసింహారెడ్డికి ఘనంగా సన్మానం

బంగారుపాలెం, జూన్ 25, మనం న్యూస్ : బంగా రుపాలెం మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో గత రెండు సంవత్సరాలుగా పనిచేసే బదిలీపై కడప జిల్లాకు వెళుతున్న సీఐ నరసింహ రెడ్డికి బంగారుపాలెం మండలంలోని పోలీసులు రాజకీయ నాయకులు పలువురు ఘనముగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం వారు మాట్లాడుతూ రెండు సంవత్సరాల కాలంలో సీఐ నరసింహారెడ్డి చేసిన సేవలను కొనియాడారు. అలాగే ప్రజలకు అందుబాటులో ఉండి రాజకీయ నాయకులకు మీడియా మిత్రులకు అందుబాటులో ఉండి ప్రజాసేవ చేయడంలో తన వంతు సహాయం తో మంచి మాట మంచితనం ఎప్పుడు చూడలేదని రాజకీయ నాయకులు మీడియా మిత్రులు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీసులు నాయకులు పాల్గొన్నారు

ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తి మృతి

బంగారుపాలెం, జూన్ 25, మనం న్యూస్: చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండల పరిధిలోని రాగి మాను పెంట క్రాస్ వద్ద, వెంకటగిరి కి చెందిన విశ్వనాథ ఆచారి వయస్సు సుమారు 70 సంవత్సరాలు, నిలబడి వేరే వారితో మాట్లాడుతుండగా, చిత్తూరు నుండి గుర్తుతెలియని ద్విచక్ర వాహనం వచ్చి ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. ఈ సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. ఇతనిని వెంటనే తిరుపతి సిమ్స్ హాస్పిటల్ కు తరలించగా అక్కడ మృతి చెందారు. ఆదివారం అతనిని బంగారుపాల్యం ప్రభుత్వ ఆసుపత్రి నందు పోస్టు మార్టం నిర్వహించి వెంటనే పోలీసులు వారి కుటుంబ సభ్యు లకు అందజేయడం జరిగింది. ఈ విషయంపై బంగారు పాలెం పోలీసులు కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ మల్లప్ప తెలిపారు.

మదనపల్లిలో మహిళపై వేట కొడవలితో దాడి

- ప్రాణాపాయ స్థితిలోకి చేరుకున్న మహిళ
- ఆస్తి వివాదాలే కారణమంటున్న పోలీసులు

మదనపల్లి క్రైమ్, జూన్ 25, మనం న్యూస్ : మదనపల్లి మండలంలోని వేంపల్లిలో భూ తగాదాల కారణంగ రాణి (30) అనే మహిళ పై వేట కొడవలితో నరికి హత్యాయత్నా నికి పాల్పడ్డాడు ప్రత్యర్థి తీవ్ర కలకలం రేపిన ఘటనకు సంబం ధించి బాధితురాలి కుటుంబ సభ్యులు రూరల్ పోలీసులు తెలిపి న వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని వేంపల్లిలో కాపు రం ఉంటున్న లేట్ దినకర్ భార్య జె.రాణి కి చెందిన వ్యసాయ భూమి, ఇంటి స్థలాన్ని తన మామ కొడుకు శంకర అక్రమంగా ఆక్రమించేందుకు ప్రయత్నించాడు. విషయం తెలుసుకున్న రాణి భూమి కొలతలను అడ్డుకుంది. దీంతో ఇరు కుటుంబాల మ ధ్య గొడవలు జరిగాయి. ఈ గొడవల్లో ఆగ్రహించిన శంకర అ డ్డు తగులుతున్న రాణిని హతమార్చేందుకు వేటకొడవలితో నరికాడు. దాడిలో తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితిలో ఉన్న బాధితురాలిని స్థానికులు వెంటనే జిల్లా ఆసుపత్రికి తరలించా రు. ప్రథమ చికిత్సల అనంతరం ఆమె పరిస్థితి ఆందోళ నకరంగా ఉండడంతో డాక్టర్లు మెరుగైన వైద్యం కోసం తిరుప తికి వెళ్లాలని సూచించడంతో కుటుంబికులు రాణిని బెంగళూరుకు తరలించారు. ఘటనపై తాలూకా పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటేష్ తెలిపారు.

ఆరోగ్యకరమైన అలవాట్లతోనే ఆరోగ్యం పదిలం

- వ్యసనాలను విడనాడితే గుండె భద్రం
- యోగా,ధ్యానంపై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలి
- ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ వెంకటరమణ

తిరుపతి ప్రెస్ క్లబ్, జూన్ 25, మనం న్యూస్ : ఆరోగ్యకరమైన అలవాట్లతోనే ఆరోగ్యం పదిలంగా ఉంటుందని వెంకటరమణ హార్ట్ అండ్ మెటర్నరీ హాస్పిటల్ అధినేత,ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ వెంక టరమణ అన్నారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో జర్నలిస్టులు,వారి కుటుంబ సభ్యుల కోసం కార్డియాక్, మెటర్నటీ ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.పలువురికి ప్రాథమిక వైద్య పరీక్షలతో పాటు ఈసీజీ,ఎకో వంటి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ వెంకటరమణ,డాక్టర్ నిరుపమ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ఒత్తిడి,ఆహారపు అలవాట్ల వల్ల గుండె సంబంధిత సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. జర్నలిస్టులు ఒత్తిడిని అధిగమించేందుకు యోగ, ధ్యానం,వ్యాయామంపై దృష్టి సారించాలన్నారు.వీటి సాధన వల్ల అనేక సమస్యలను మన దరి చేరవన్నారు.ప్రస్తుతం వయసుతో సంబంధం లేకుండా స్మోకింగ్,ఆల్కహాల్ లకు బానిసలు అవ్వడం వలన ఎక్కువ మంది గుండె జబ్బులకు గురవుతున్నారని పేర్కొన్నారు.ఇటువంటి పరిస్థితులలో ప్రతి ఒక్కరికి ఆరోగ్య భద్రత తప్పనిసరి పాటించాలన్నారు.ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం పనిచేస్తున్నామన్నారు.ప్రెస్ క్లబ్ సెక్రటరీ బాలచంద్ర మాట్లాడుతూ జర్నలిస్టుల ఆరోగ్య సంరక్షణలో భాగంగా కమిటీ ఆధ్వర్యంలో ప్రతి మూడు నెలలకు ఒకసారి మెడికల్ క్యాంపు నిర్వహిస్తుందని చెప్పారు. ఇటీవల కాలం నుంచి అనేక మంది గుండె సంబంధిత అనారోగ్య సమస్యల ఎదుర్కొంటున్నారన్నారు.ఈ క్రమం లోనే ప్రముఖ వెంకటరమణ కార్డియాక్ ఆసుపత్రి ఆధ్వర్యంలో జర్నలిస్టులు,వారి కుటుంబ సభ్యులకు గుండె సంబంధిత వైద్య పరీక్షలను నిర్వహించామన్నారు.రాబోవు రోజుల్లో ప్రెస్ క్లబ్ అభివృద్ధి సభ్యుల సంక్షేమానికి పెద్దపీట వేస్తామన్నారు. ఈ వైద్య శిబిరంలో ఆసుపత్రికి చెందిన ఇతర వైద్యులు,వైద్య సిబ్బందితోపాటు సీనియర్ జర్నలిస్టులు,ప్రె స్ క్లబ్ కమిటీ జాయింట్ సెక్రెటరీ లావణ్య కుమార్,ఈసీ మెంబర్లు గల్లా మహేష్,సంజీవ సునీల్, పరందామరెడ్డి,కుమార్,మాజీ ప్రెస్ క్లబ్ కోశాధికారి శివ శంకరయ్య,మాజీ కమిటీ సభ్యులు పులిగోరు శ్రీనివాసు లు,తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం జేఏసీ వారి ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

బంగారుపాలెం, జూన్ 25 , మనం న్యూస్: బంగారుపాలెం మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్ పక్కనే ఆర్టీసీ బస్టాండ్ లో ఉన్న ముగ్గురు వ్యక్తులకు జేఏసీ ముస్లిం వారి ఆధ్వర్యంలో అనాధలకు కటింగు. సేమింగు. చేయించి శుభ్రపరిచి కొత్త దుస్తులు బంగారు పాల్యం వారి ఆధ్వర్యంలో అందజేశారుఆదివారం పోలీస్ స్టేషన్ పక్కనగల ఆర్టీసీ బస్టాండ్ దగ్గర బంగారుపాలెం తగ్గు వారి పల్లి పంచాయతీ పరిధిలో అశుభ్రంగా ఉన్న అనాధ వృద్ధులను తీసుకొచ్చి వారిని కటింగ్ షేవింగ్ చేయించి శుభ్రపరసి వారికి కొత్త దుస్తులను అందజేశారు.బంగారుపాలెం ముస్లిం జేఏసీ అధ్యక్షులు అన్ను మాట్లాడుతూ, అనాధలు అశుభ్రంగా ఉండటంవల్ల అనేక రోగాలు బారిన పడతారని, దానికోసం ఈ సేవా కార్యక్రమం నిర్వహించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమం ప్రతినెల నిర్వహిస్తామని, మండలంలోని అనాధ వృద్ధులుసద్వినియోగం చేసుకోవాలని అన్ను కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బంగారు పాల్యం అప్డేట్ పోలీస్ స్టేషన్ సిఐ నాగరాజు రావు పాల్గొనడం జరిగింది. బంగారుపాళ్యం ముస్లిం జేఏసీ వారు చిత్తూరు ఎథికల్ సాదిక్ వారి బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ముస్లిం జేఏసీ సభ్యులు, జేఏసీ వైస్ ప్రెసిడెంట్ లాలు , జేఏసీ సెక్రెటరీ జిలానీ బాషా,కోశాధికారి షంషీర్,మాలిక్, సేట, దిల్కుష్, సమీర్, మనవసేవ బృందం వారు పాల్గొన్నారు.

అత్యాచార బాలికకు వెంటనే న్యాయం చేయాలి

- జాతీయ బీసీ జేఏసీ డిమాండ్

తిరుపతి ప్రెస్ క్లబ్, జూన్ 25, మనం న్యూస్ : అత్యాచారం జరిగిన బీసీ ,సగర, బాలికకు వెంటనే న్యాయం చేయాలని జాతీయ బీసీ జేఏసీ డాక్టర్ యు. నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.కర్నూలు జిల్లా, ఎమ్మిగ నూరు నియోజకవర్గం , గోడెగాండ్ల మండలం , గంజి హల్లి గ్రామం లో బీసీ (సగర కులం) కు చెందిన 12 సంవత్సరాల మైనర్ బాలిక పైబడే సాహెబ్ మరో ఇద్దరితో భార్య సహకారంతో అత్యాచారానికి పాల్పడ్డాడని, ఈ సంఘటనపై అధికారులు వెంటనే న్యాయం చేయాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని జాతీయ బీసీ జేఏసీ (ఆంధ్రప్రదేశ్) విభాగం యువ నాయకుడు డాక్టర్ యు. నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆదివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ అత్యాచార ఘటనను నీరుగార్చి , కేసు లేకుండా మాఫీ చేయాలని రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. ఈ అత్యాచార ఘటనను రాజకీయ కోణంలో కాకుండా మానవతా దృష్టితో పోలీసు యంత్రాంగం చూసి తక్షణం ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని హెచ్చరించారు. అత్యాచారానికి గురైన బాలికకు వెంటనే పది లక్షల నష్టపరహారం చెల్లిస్తూ ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు. తిరుపతి కేంద్రంగా తాము అత్యాచార ఘటనను ఖండిస్తున్నట్లు తెలియజేశారు. ఈ విలేకరుల సమావేశంలో బీసీ యూత్ స్టూడెంట్స్ రామాంజి, అన్నమయ్య, హర్షవర్ధన్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పెద్దిరెడ్డి మండలంలో రెండు రోజులు పల్లెబాట కార్యక్రమం

రామకుప్పం, జూన్ 25, మనం న్యూస్ : రామకుప్పం మండలంలో నేడు రేపు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పల్లెబాటకార్యక్రమం నిర్వహిస్తారని ఆదివారం ఎమ్మెల్సీ భరత్ వై. సి. పి అధ్యక్షుడు బాబూరెడ్డి జడ్. పి. టి. సి నితిన్ ఎం. పి. పి సుబ్రహ్మణ్యం కో కన్వీనర్ చంద్రారెడ్డి ప్రకటన ద్వారా తెలియజేశారు నేడు సోమవారం ఉదయం 9 గంటలకు పం. ద్యాలమడుగు పి. ఎం. కె తాండా గ్రామపంచ్చాయితీల్లో, 10 గంటలకు గోరివిమాకులపల్లి, 11 కి బంధార్లపల్లి, 12 కి ముద్దనపల్లి, నారాయణపురం, మధ్యాహ్నం 1 గంటకి మానేంద్రం,2 కి శింగసముద్రం, 3 కి రాజుపేట బైరెడ్డిపల్లి,4 కి చెల్దిగానిపల్లి, 5 కి కొంగనపల్లి గ్రామపంచ్చాయితీల్లో పల్లెబాటలో పాల్గొంటారన్నారు, మంగళవారం ఉదయం 9 గంటలకు పెద్దురు నానియాలతాండా, 10 గంటలకు వీరణ్ణమాల పెద్దతాండా,గుట్టురు తాండా, చిక్కపల్లి తాండాలలో,.11 కి బ ళ్ళ గ్రామపంచాయితీ, 12 కి ఉన్సిగా నిప ల్లి (ఆణిగానూరు), మధ్యాహ్నం 1 గంట మి విజశాపురం 2 జి కేంచినబల్ల, 3 కి రా మకుప్పం గ్రామపంచాయితీల్లో పల్లె బాటకార్య క్రమం జరుగుతుందన్నారు స ర్పంచులు ఎం. పి. టి సి లు వై. సి. పి ఎం. కుటుంబ సభ్యులు పాల్గొని జయ ప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

బంగారుపాలెం, జూన్ 25, మనం న్యూస్.: చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం గుండ్లకట్టమంచి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1986-1987 సంవత్సరం 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు అందరూ ఆదివారం పాఠశాల ఆవరణంలో సమావేశం కావడం జరిగింది.ముందుగా సరస్వతి పూజతో కార్యక్రమం ప్రారంభించారు.అనంతరం చదువు చెప్పిన గురు వులకు సన్మానం జరిగింది.అనంతరం వారు చదువుకున్న రోజు లను గుర్తు చేసుకున్నారు.ప్రతి సంవత్సరం జూన్ 4వ ఆదివా రం ఇలా అందరూ కలుసుకోవాలని నిర్ణయించుకోవడం జరి గింది.అనంత రం విందు భోజనాలు అయ్యాక అందరూ సమా వేశం అయి వారి కు టుంబాలకు సంబంధించిన విషయాలను చర్చించుకున్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థు లు,పాఠ శాలలో పని చేసిన తెలుగు ఉపాధ్యాయులు చంద్రన్,అటెండర్ సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

పూతలపట్టు, జూన్ 25, మనం న్యూస్: పూతలపట్టు మండలం పేట అగ్రహారం రవి నాయుడు ఆధ్వర్యంలో ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ మద్దులయ్య గారి పల్లె క్రికెట్ గ్రౌండ్లో ఆదివారం వైస్ ఎంపీపీ ద్వారక నాథ రెడ్డి ప్రారంభించాడు. ఈ సందర్భంగా రవి నా యుడు మాట్లాడుతూ క్రికెట్లో గెలుపొందిన వారికి మొదటి బహు మ తి రూ.16666/- రెండవ బహుమతి రూ.7777/- రూపాయలు అందిస్తామన్నారు టీం ఎంట్రీ ఫీజు రూ.700/- ఆదివారం పది టీములు వచ్చాయని ఇంకా ఎవరైనా టీములు రావాలంటే ఈ క్రింది నెంబర్లకు ఫోన్ చేయాలన్నారు.7337285091.996611191.7989204634.

రంగంపేట క్రాస్ ఫోర్ లైన్స్ వద్ద రోడ్డు ప్రమాదం

- ముగ్గురు గాయాలు

పూతలపట్టు, జూన్ 25, మనం న్యూస్: పూతలపట్టు- నాయుడుపేట జాతీయ రహదారి రంగంపేట క్రాస్ సబ్స్టేషన్ ఎదురుగా ఉన్న ఫోర్ లైన్స్ వద్ద శనివారం రాత్రి ప్రమాదం జరిగి ఇద్దరు మెడిసిన్ విద్యార్థులకు లారీ క్లీనర్ కు తీవ్ర గాయాలయింది వివరాలు తిరుపతి కొర్లగుంటకు చెందిన భరత్. జీవన్. చిత్తూరు అపోలో కాలేజీలో రెండవ సంవత్సరం మెడిసిన్ చదువుచున్నారు శనివారం రాత్రి ఇద్ద రూ స్కూట్పా తిరుపతి వెళుచుండగా రంగంపేట ఫోర్ లైన్స్ వద్ద లారీ క్లీనర్ బాబుల్(45)లారీని ఆపి హోటల్ దగ్గరికి రోడ్డును దాటుతుండగా స్కూటర్ లో వెళ్తున్న జీవన్ భరత్ క్లీనర్ను స్కూటర్ తో ఢీకొనడంతో ముగ్గురు రోడ్డుపై పడడంతో సీఎం సి కి తరలించారు. హెడ్ కానిస్టేబుల్ కృష్ణయ్య శెట్టి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పేదలకు కంటి వెలుగు శంకర్ నేత్రాలయ

- ప్రతినెలా ఉచిత కంటి వైద్యశిబిరం

మదనపల్లి క్రైమ్, జూన్ 25, మనం న్యూస్: కంటి చూపులేక పోతే జీవితమే అంధకారం అవుతుంది. ప్రస్తుత పరిస్థితులలో పేదవాడు వైద్యం చేసుకోవాలంటే అందని ద్రాక్షగా మారింది. ప్రతి పేదవాడికి కంటి చూపు అందివ్వాలన్న లక్ష్యంతో చెన్నై వారి శంకర్ నేత్రాలయ వారు మదనపల్లెలో ప్రతీనెలా ఉచిత కంటి వైద్య శబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు చిన్ని తెలిపారు. ఇందులో భాగంగా ఆదివారం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో శంకర్ నేత్రాలయ వారు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు జరిగిన ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో సుమారు వందమంది కంటి జబ్బులు ఉన్నవారు హాజరై పరీక్షలు చేయించుకున్నారు. వీరం దరికీ డాక్టర్ మురళీకృష్ణ కంటి పరీక్షలు చేసి కంటిలో శుక్లాలు ఉన్న వారిని గుర్తించారు. మిగతా వారికి కంటి చుక్కల మందు, అవస రమైన మాత్రలు ఉచితంగా పంపిణీ చేశారు. కంటిలో శుక్లాలు ఉన్న సుమారు 30 మందిని గుర్తించి వీరికి చెన్నై శంకర్ నేత్రాలయలో ఉచి తంగా కంటి ఆపరేషన్లు చేయనున్నట్లు నిర్వాహకులు చిన్ని తెలిపారు. వీరిని చెన్నై తీసుకెళ్లి అక్కడ ఆపరేషన్ చేసి ఉచిత ప్రయాణ ఖర్చులు ఉచిత భోజన సదుపాయం ఉచిత కళ్లద్దాలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా వైద్య శిబిరానికి వచ్చిన 100 మందికి ఉచితంగా భోజనం కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు చిన్ని తో పాటు డాక్టర్ మురళీకృష్ణ శంకర్ నేత్రాలయ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన

శ్రీకాళహస్తి, జూన్ 25, మనం న్యూస్ : పట్టణంలోని బహదూర్ పేట నల్ల గంగమ్మ గుడి ఆలయ ప్రాంగణంలో శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్, ఎంజీఎం ఆసుపత్రి సంయుక్తంగా ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. బహదూర్ పేట ప్రాంతానికి చెందిన సుమారు 150 మందికి పైగా ప్రజలు శిబిరానికి హాజరై ఉచితంగా వైద్య సేవలు పొందారు. సీనియర్ గుండె వైద్య నిపుణులు డాక్టర్ వివేక్ చైతన్య మాట్లాడుతూ శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్, ఎంజీఎం హాస్పిటల్స్ సంయుక్తంగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్న ఆవశ్యకతను ప్రజలకు వివరించారు. ముందస్తుగా రోగాలను గుర్తించి సకాలంలో నయం చేయడమే లక్ష్యంగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్న ట్లు తెలిపారు. ఎంజీఎంలో అందుబాటులో ఉన్న అధునాతన అత్యవసర వైద్యాన్ని శ్రీకాళహస్తి ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆలయ కమిటీ చైర్మన్ కంఠా రమేష్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కామేష్, సీనియర్ పాత్రికేయులు రవి, విసి వెంకటయ్య, నెల్లూరు శ్రీను, సూర్య కుమార్, బాలు, తేజ, ఎంజీఎం వైద్యులు దినేష్, ఉమా మహేశ్వర్ రావు,దిలీప్, అర్చన, సిబ్బంది మధు, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్‌షాక్‌తో రైతు మృతి

ఓబులదేవరచెరువు, జూన్ 25, మనం న్యూస్ : మండల పరిధి లోని నల్లగుట్లపల్లి గ్రామానికి చెందిన వెంకటరమణ కుమారుడు దేరంగుల శ్రీనివాసులు(40) అను వ్యక్తి తన వ్యవసాయపొలం వద్ద విద్యుత్ షాక్ వలన ఆదివారం ఉదయం 11 గంటల సమయంలో మతి చెందినట్లు యస్ఐ గోపి తెలిపారు.యస్ఐ తెలిపిన వివరాల మేరకు మతుడు తన పొలంలో మోటర్ కు స్విచ్ ఆన్ చేసే క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై చనిపోయాడని యస్ఐ తెలి పారు. మతునికి సంతానం కూతురు, కుమారుడు ఉన్నారు. మతుని భార్య అక్కులమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

గంగమ్మ జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే

కదిరి, జూన్ 25, మనం న్యూస్ : తనకల్లు మండలం, కొర్తికోట పంచాయతీ, మంగదిన్నే పల్లె నందు వెలసిన శ్రీ గంగమ్మ తల్లి జాతరలో కదిరి శాసనసభ్యులు డాక్టర్ పివి సిద్దా రెడ్డి పాల్గొన్నారు, రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ప్రజలంతా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవిం చాలని, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టే విధంగా వారికి అమ్మవారు అనుగ్ర హించాలని కోరుకున్నారు. స్థానిక ప్రజా ప్రతి నిధు లు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు

రాప్తాడు, జూన్ 25, మనం న్యూస్ : గ్రామాల్లోని ప్రజలు నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని రాప్తాడు ఎస్సై ఆంజనే యులు హెచ్చరించారు. ఆదివారం మండలంలోని ప్రసన్నాయపల్లి, చిన్మయనగర్‌లో నాగబంది నిర్వహించారు. ఫ్యాక్షన్ గ్రామాల్లో ప్రజలు ఐకమత్యంతో జీవించాలన్నారు.గొడవలు పడితే తరచూ పోలీస్ స్టేషన్, కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందన్నారు. ఆర్థికంగా నష్టపోతా రన్నారు. నివాసాల్లోని మహిళలు బంగారు, నగదు జాగ్రత్తగా దాచుకో వాలన్నారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. గ్రామాల్లోని వీధులలో నివాసాల నడుమ సిసి కెమెరాలు అమర్చుకోవాలని తెలి పారు. కార్యక్రమంలో పోలీసులు ,ప్రజలు పాల్గొన్నారు.

హిందూపురం వాసి చంద్రశేఖర్‌కు అరుదైన గౌరవం

హిందూపురం, జూన్ 25, మనం న్యూస్ : శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ ఛైర్మన్ డా. కత్తిమండ ప్రతాప్ సారథ్యంలో, కర్ణాటక రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో మైసూరులో తెలుగు – కన్నడ కవితా గోష్ఠిలో స్వీయ కవితాగానం చేస్తున్న ప్రైవేటు ఉపాధ్యాయుడు, శ్రీ శేఖర్ ట్యూషన్ అకాడమి డైరెక్టర్ మరియు యువకవి పి. చంద్రశేఖర్, ఈ మేరకు కళావేదిక వారు ఆత్మీయ సన్మాన పురస్కారాన్ని అందజేసి, ఇంకా ముందు ముందు మంచి భవిష్యత్తు ఉందని తెలియజేస్తూ ఉపాధ్యాయులు, కవులు, కళాకారులు హర్షం వ్యక్తం చేశారు.

అక్రమ కట్టడాల తొలగింపు

బళ్లారి, జూన్ 25, మనం ప్రతినిధి : గత కొంతకాలంగా అక్రమ కట్టడాల తొలగింపు కార్యక్రమానికి పెండింగ్ పడిన, సిటీ కార్పొరేషన్ ఆదివారం నగరంలోని వివిధ ప్రాంతాలలో కార్యాచరణలను పూను కుంది. నగరాన ప్రధాన కూడళ్లలో ఒకటైన కనకదుర్గమ్మ సర్కిల్ నుం డి కప్పగల రోడ్డు ఆఖరి భాగానగల కాల్వ ప్రాంతం వరకు రోడ్లను ఆక్రమించి అక్రమంగా నిర్మించిన భవనాలు, వ్యాపార దుకాణాలను తొలగించే ప్రక్రియను చేపట్టింది. గత మూడు నెలల క్రితమే వీరికి నోటీసులు జారీ చేయడంతో ప్రజలు కార్పొరేషన్ సిబ్బందితో సహ కరించడం కనిపించింది. జెసిబిలు బుల్డోజర్లు ట్రాక్టర్లను వినియోగించి కార్పొరేషన్ సిబ్బంది ఉదయం నుండి సాయంత్రం దాకా అక్రమ కట్టడాల తొలగింపులు చేపట్టారు. స్థానిక ప్రజల సైతం అధికారుల విజ్ఞప్తి మేరకు వారితో సహకరించడం కనిపించింది. అక్రమ కట్టడాల తొలగింపు కార్యాచరణను పనులను వీక్షించేందుకు విచ్చేసిన సిటీ కార్పొరేషన్ కమిషనర్ రుద్రేశ్ మీడియాతో మాట్లాడుతూ నగరంలోని 20 ప్రాంతాలలో ఈ కార్యచరణ కొనసాగుతుందని, అన్ని ప్రాంతాల్లో ప్రజలకు అక్రమ కట్టడదారులకు సిటీ కార్పొరేషన్ నోటీసులు జారీ చేసినట్టు తెలిపారు. ప్రజలు తమతో సహకరిస్తే నగరానికి విశాలమైన రోడ్ల, సుందరీకరణ నగరంగా మార్చేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.

ఇళ్ల నిర్మాణాలను సకాలంలో పూర్తి చేసుకోవాలి : కలెక్టర్

- మన రాష్ట్రానికే ఎక్కువ ఇళ్ళు వచ్చాయి.. ఎంపీ తలారి రంగయ్య

అనంతపురం, జూన్ 25, మనం న్యూస్ ప్రతినిధి : హౌసింగ్ లబ్ధిదారులు సకాలంలో తమ ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం. గౌతమి కోరారు. ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన (అర్బన్) పథకం 25 జూన్2023 నాటికి ఎనిమిది సంవత్సరములు పూర్తయిన సందర్భంగా ఆదివారం జిల్లా కలెక్టర్ ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద నగర శివార్లలో నిర్మించబడిన ఇళ్లను పరిశీలించి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేసారు. సకాలంలో తమ ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకున్న వారిని స్ఫూర్తిగా తీసుకొని మిగిలిన లబ్ధిదారులు కూడా దృఢ సంకల్పంతో వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్న తమ ఇళ్లను పూర్తిచేసుకొని తమ సొంత ఇంటి కలను నెరవేర్చు కోవాలన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం తరపున తమ సహాయ సహ కారాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు. ఇళ్ల నిర్మాణలకు మెటీరియల్ కొరత లేదని,బిల్లులు కూడా సకాలంలో పడుతున్నాయన్నారు. ప్రభు త్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకుంటే డ్రైనేజీ,రోడ్లు, వీధిలైట్లు, నీటి సరఫరా తదితర మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. జగనన్న సురక్ష ద్వారా వాలంటీర్లు వారి పరిధిలోని ప్రతి ఒక్క గహాన్ని సందర్శించి లబ్ధిదారుల సమస్యలు తెలుసుకుని గ్రామసభల ద్వారా పరిష్కరించడానికి కషి చేయాలన్నారు. ఎంపీ తలారి రంగయ్య మాట్లా డుతూ ఆరు ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన ఈ హౌసింగ్ లే అవుట్లో ఇళ్ల నిర్మాణం పూర్తి చేసు కున్న లబ్ధిదారులందరికీ శుభా కాంక్షలు తెలియజేసారు. మిగిలిన వారు కూడా తమ ఇళ్ల నిర్మాణ పనులను త్వరిత గతిన పూర్తి చేసుకోవాలన్నారు. కేంద్ర ప్రభు త్వం ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద అన్ని రాష్ట్రాల కన్నా మన రాష్ట్రానికి ఎక్కువ ఇళ్లు ఇచ్చారన్నారు.కార్యక్రమంలో ఆర్‌డిఒ మధుసూదన్, హౌసింగ్ పి. డి.కేశవులు నాయుడు, ఎంపీడీవో తేజోశ్రీ, మండల స్పె షల్ ఆఫీసర్ శాంతి, తాసిల్దారు ఉషారాణి, సర్పంచ్ సుబ్బలక్ష్మి, స్థానిక ప్రజా ప్రతి నిధులు పాల్గొన్నారు.

వాల్మీకులను గుర్తించకుంటే సమరమే...

- వాల్మీకులంటే పల్లకి మోసేవారు కాదు
- వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించాలి

ముదిగుబ్బ, జూన్ 25, మనం న్యూస్ : వాల్మీకులను గుర్తించకపోతే సమరానికి సన్నద్ధమవుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బోయలు అంటే కేవలం అగ్రవర్ణాల పల్లకిలో మోసే వారు కాదని, వాల్మీకులను గతంలో లాగే బీసీల నుండి ఎస్టీలుగా గుర్తించాలని లేకుంటే ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయల సంఘం ఆధ్వర్యంలో ముదిగుబ్బ నూతన వాల్మీకి కమిటీ ఏర్పా టు మండల అధ్యక్షునిగా ఎం. ప్రసాద్ ఎంపిక, కార్యదర్శిగా ఎం.నరేంద్ర కార్యవర్గ సభ్యుడిగా శంకరయ్య, ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయల సంఘం ముక్తకంఠంతో తన ఉద్దేశాన్ని ఈ సంఘం సభ్యులకు, వాల్మీకి సోదరు లకు వివరించే ప్రయత్నం చేసింది. ఈ కార్యక్రమంలో పాల్గొనేం దుకు ముదిగుబ్బ మండల నలుమూల నుండి వచ్చిన వందలాదిమంది వాల్మీ కి సోదరులకు, ఎస్టి పునరుద్ధరణ గురించి దాని ప్రాముఖ్యత గురించి జాతి పెద్దలు వివరించారు.

తరతరాలుగా మేము చదువులకు ఉద్యోగాలకు రాజకీయాలకు దూరమవ్వటానికి ముఖ్య కారణం మా జాతిని ఎస్టీల నుంచి బీసీలుగా మమ్ములను మార్చడమే అని పేర్కొంది. మేము ఎన్ని తరాలుగా అగ్ర వర్ణాల పల్లకిలు మోసినా తమ గోడును పట్టించుకున్న నాధుడే లేడ న్నారు. ఎన్నో తరాలుగా కొండగుట్ట ప్రాంతాల్లో అనాగరికులుగా జీవిస్తున్నామని, మమ్ములను ఎస్టీలుగా పరిగణించమని ప్రభుత్వాలను వేడుకున్నా ఫలితం లేదన్నారు. మా జాతి ఓట్లతో గద్దెనెక్కి మమ్ములను మోసం చేస్తున్నారని అభిప్రాయపడ్డారు. ఇప్పటికైనా ఎస్టీ దా పునరు ద్ధరించకుంటే తమ కార్యాచరణ ఉద్యమమేనని స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే ముదిగుబ్బలో నూతన కమిటీ ఏర్పాటు చేశామని స్పష్టం చేశారు. త్వరలో రాష్ట్రమంతటా తిరిగి ప్రతి మండలంలో కమిటీలు ఏర్పాటు చేస్తామని తద్వారా వాల్మీకి సోదరులందరినీ ఏకతాటిపైకి తెచ్చి మీ రాజకీయ పార్టీలకు తగిన బుద్ధి చెబుతామని తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బంగారు కష్ణమూర్తి రాష్ట్ర సలహాదారులు ఈశ్వర్ మొహరి జిల్లా అధ్యక్షులు బోయ సాంబశివ తదితరులు పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ సేవలపై ప్రజలకు అవగాహన కల్పిస్తాం

- శ్రీ సత్య సాయి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ పోలా ప్రభాకర్

ధర్మవరం, జూన్ 25, మనం న్యూస్ : రెడ్ క్రాస్ సేవల గురించి ప్రజలకు అవగాహన కల్పించడమే కాక రెడ్ క్రాస్ ప్రాధాన్యతను పెంపొందిస్తామని శ్రీ సత్య సాయి జిల్లా వైస్ చైర్మన్ పోలా ప్రభాకర్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఎన్జీవో రె లో రెడ్ క్రాస్ సొసైటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలా ప్రభాకర్ మాట్లా డుతూ రెడ్ క్రాస్ సంస్థ అభివద్ధికి పాటుపడతామన్నారు. సంస్థ తరపున చేయవలసిన సేవా కార్యక్రమాలను అయన తెలియజేసారు. రక్తదానంతో పాటు నేత్రదాన ఉద్యమాన్ని కూడా ఉదతం చేయాల్సి ఉందన్నారు. సమావేశంలో సొసైటీ సభ్యులు నరేంద్ర రెడ్డి, కొండయ్య, లాయర్ అతావుల్లా, డాక్టర్ సత్య నిర్ధారణ్ లు మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటీ లో నూతన సభ్యులను చేర్పించి సంస్థను మరింత బలోపేతం చేస్తామ న్నారు. ప్రథమ చికిత్సలు, గుండెపోటుకు గురైనప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, తదితర అంశాలపై కళాశాలల విద్యార్థులకు అవగాహన కల్పి స్తామన్నారు. రెడ్ క్రాస్ సంస్థలో మహిళలను కూడా సభ్యులుగా చేర్పిం చడం జరుగుతుందన్నారు. ఇప్పటికే రెడ్ క్రాస్ సంస్థ ప్రపంచ వ్యాప్తంగా ఎంతో గుర్తింపును పొందిందన్నారు.అనేక రంగాలలో కీలక పాత్ర వహిస్తోందన్నారు.రాబోవు కాలంలో నూతన కమిటీని ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలను వేగవంతం చేస్తామన్నారు.ఇందుకు తగిన ప్రణాళికలను తయారు చేస్తామని తెలిపారు.

జాతీయ జూనియర్ మహిళల హాకీ ఛాంపియన్ షిప్‌కు ధర్మవరం క్రీడాకారిణులు

ధర్మవరం, జూన్ 25, మనం న్యూస్ : ఒరిస్సా రాష్ట్రంలోని రూర్కెలా లో ఈనెల 27 నుండి జులై 7వ తేదీ వరకు జరగనున్న 13వ జాతీయ జూనియర్ మహిళల హాకీ ఛాంపియన్ పోటీల కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హాకీ జట్టు లో సత్యసాయి జిల్లా ధర్మవరానికి చెందిన క్రీడాకారిణులు శ్రావణి, సింధు, నందినిలు ఎంపికైనట్లు ఆంధ్రప్రదేశ్ హాకీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బి.సూర్యప్రకాష్ తెలిపారు. ఆదివారం అయన విలేకర్లతో మాట్లాడుతూ సత్యసాయి జిల్లా హాకీ క్రీడాకారిణులు రాష్ట్ర జట్టుకు ఎంపిక కావడం పట్ల అయన హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటికే ధర్మవరం హాకీ క్రీడాకారులు రాష్ట్ర,జాతీయ స్థాయి పోటీల లో పాల్గొని విజయం సాధించడం జరిగిందన్నారు. కాగా 13వ జాతీయ జూనియర్ మహిళల హాకీ చాంపియన్ షిప్ పోటీలకు ఆంధ్రప్రదేశ్ తరపున ధర్మవరం క్రీడాకారిణిల ఎంపిక పట్ల శ్రీ సత్యసాయి జిల్లా హాకీ అసోసియేషన్ అధ్యక్షులు బీ.వీ.శ్రీనివాసులు, అధ్యక్షులు బండి వేణుగోపాల్, పళ్లెం వేణుగోపాల్ ,ఉడుముల రామచంద్ర, గౌరీ ప్రసాద్, అంజన్న, అరవింద్ గౌడ్, జెన్నే చందు, మారుతీ, కిరణ్, జిల్లా హాకీ కోచ్ హసేన్ తోపాటు పలువురు సీనియర్ క్రీడాకారులు హర్షం వ్యక్తం చేస్తూ క్రీడాకారిణులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

మడకశిరకు బస్సు యాత్ర వాయిదా

మడకశిర, జూన్ 25, మనం న్యూస్ : తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టత్మాకంగా చేపట్టిన భవిష్యత్తుకు గ్యారంటీ చైతన్యరథం బస్సు యాత్ర మడకశిరకు వచ్చేందుకు తిరిగి వాయిదా పడినట్లు స్థానిక టిడిపి వర్గాల ద్వారా తెల్సింది.మడకశిరకు మొదట 26న సోమవారం బస్సు యాత్ర కార్యక్రమం ఉంటుందని నిర్ణయించిన విషయం తెల్సిందే. అయినను తిరిగి 27 మంగళవారంనకు వాయిదా పడింది, తిరిగి అది కూడా మంగళవారం కూడా జరగకుండా వాయిదా వేసినట్లు విశ్వా సనీయ వర్గాలద్వారా తెల్సింది. కానీ తిరిగి ఎప్పుడు బస్సు యాత్ర ఉంటుందని కచ్చితమైన సమాచారం తెలపక పోవడం విశేషం. ఇదిలా ఉండగా మడకశిర టిడిపి బస్సు యాత్ర రెండుసార్లు వాయిదా పడడానికి ముఖ్యకారణాలు తెలియాల్సి ఉంది.

బక్రీద్ పండుగను శాంతి వాతావరణంలో నిర్వహించండి

ఓబులదేవరచెరువు, జూన్ 25, మనం న్యూస్ : త్వరలో జరగనున్న ముస్లిం మైనార్టీల బక్రీద్ పండుగను శాంతి భద్రతలకు ఎటువంటి సమస్యలు లేకుండా శాంతి వాతావరణంలో నిర్వహించు కోవాలని యస్ఐ గోపి మండల మైనార్టీ సోదరులకు సూచించారు. ఆదివారం పోలీస్ స్టేషన్లో వారితో ప్రత్యేక సమావేశం ఏర్పా టు చేసి తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా యస్ఐ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మైనార్టీ సోదరులతో సమా వేశం ఏర్పాటుచేసి మండల వ్యాప్తంగా వున్న మసీదుల వివరాలను, ముతావల్లిల పేర్లను, ఫోన్ నంబర్లను సేకరించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ నాయకుడు తుమ్మల శామీర్ భాష, తెదేపా సీని యర్ నాయకుడు మహ బూబ్ భాష, ఆరిఫ్ ఖాన్,ముతవల్లి అల్లాబక్షూ, జ బాబా, వార్డు మెంబర్ జాని, హైదరా వలి తదితరులు పాల్గొన్నారు.

టిడిపి బస్సు యాత్రకు సంఘీభావం తెలిపిన ముస్లిం మైనార్టీలు

హిందూపురం, జూన్ 25, మనం న్యూస్ : టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు టిడిపి నాయకులు ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారంటీ అనే నినాదంతో చేపట్టిన బస్సు యాత్ర ఆదివారం పెనుగొండ నియోజకవర్గానికి విచ్చేసిన సందర్భంగా రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఆర్ఎంఎస్ షఫీ ఉల్లా ఆధ్వర్యంలో హిందూపురం పట్టణ మైనార్టీ నాయకులు కార్యకర్తలు బస్సు యాత్రకు సంఘీభావం తెలిపారు, ఈ సంద ర్భంగా గత టిడిపి ప్రభుత్వంలో ముస్లిం మైనార్టీలు ఎంతగానో అభివద్ధి చెందారని ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వంలో ముస్లిం మైనార్టీలు అన్నింటిలో వెనకబడ్డారని ఆర్ఎంఎస్ షఫీ ఉల్లా పేర్కొన్నారు, ఇటీవల జరిగిన టిడిపి మహానాడులో భవిష్యత్తుకు గ్యారెంటీ అనే కార్యక్రమం విడుదల చేశారని దీనివల్ల అన్ని వర్గాల వారు అభివద్ధి చెందడానికి అవకాశం ఉందన్నారు, రాబోవు 24 లో టిడిపి అధికారంలోకి వస్తుందని అందులో ముస్లిం మైనార్టీలంతా టిడిపి వెంటే ఉంటారని పేర్కొన్నారు టిడిపి జిందాబాద్, చంద్రబాబు నాయుడు నాయకత్వం వర్ధిల్లాలి అనే నినాదాలతో పెను గొండలో బస్సు యాత్రకు సంఘీభావం తెలిపారు.

స్మశానాన్ని కూడా వదలని భూకబ్జాదారులు

పామిడి, జూన్ 25, మనం న్యూస్ : స్థానిక మండల పరిధిలోని సంతమార్కెట్ వీధి చివరన గల వడ్డేవీదికి చెందిన ఒక పెద్దమనిషికి చెందిన ఒక ఎకరా 24 సెంట్లు పక్కనే గల ప్రభుత్వం స్థలం అప్పట్లో స్మశాన వాటికకు ఇచ్చారు. దాన్ని కూడా పెద్ద మనిషి వదలకుండా కబ్జా చేయాలని పావులు కదుపుతున్నారు. అక్కడ ఉన్న కొంతమంది పెద్దలు ఆక్కడ స్థానికులు స్థలాన్ని ఇప్పటి వరకూ కాపాడుకుంటూనే వచ్చారు. ఇప్పుడు ఆ స్మశానవాటికను అభివద్ధిపరచాలని ఆర్డిటి సంస్థ వారిని అడుగగా వారు సరే అని చెప్పారు .ఆ స్మశాన వాటికలో ఎవరైనా మతదేహాన్ని కననం చేసేందుకు మరియు కనణం చేసిన తర్వాత స్నానానికి మరియు వారి అవసరాల నిమిత్తం అక్కడ వసతులు ఏర్పాటు చేయాలని అర్ డి టి సంస్థ వారిని అడుగగా వారు స్థలం చూపించండి మేము మీకు కావాల్సిన రీతిలో ప్రహరీ గోడ కట్టించి అభివద్ధి చేస్తామని చెప్పారు .కాక పోతే కొందరు భూకబ్జాదారులు కలసి ఆ స్థలాన్ని ఆక్రమిం చాలని చూస్తున్నారు అంతేకాక ఆ స్థలాన్ని కొలతలు వేయ డానికి సర్వేయర్ ఎప్పుడు వచ్చినా వారికి ఆ కబ్జాదారులు వారి పై అధికారులతోనూ లేక రాజకీయ నాయకులతో ఫోన్లో మాట్లా డించి తిప్పి పంపిస్తున్నారు అక్కడ స్థానికులు మాత్రం ఇది ఎవరి సొత్తు కాదు స్మశానానికి ఇచ్చిన స్థలం అని చెబుతు న్నారు. ఇలాంటి భూకబ్జాదారులుకు, బడులు, గుడులు, చెరు వులు ,ఇంకా. ఇక్కడ లేనివారి స్థలాలు చాలక ఇప్పుడు స్మశా నాలు కూడా తక్కువ వస్తున్నాయి ఇప్పటికైనా అధికారులు నిద్ర మేల్కొని అక్రమించాలని చూసినవారి పై చర్యలు తీసుకొని వారి స్మశానాన్ని వారికి ఇప్పించాల్సిందిగా స్థానికులు కోరుతున్నారు.

మోడీ సుపరిపాలన ప్రజల వద్దకే

కణేకల్, జూన్ 25, మనం న్యూస్ : బీజేపీ ప్రభుత్వంలో నరేంద్ర మోదీ 9 సంవత్సరాల సేవా సుపరిపాలన సంక్షేమంపై పార్టీ పెద్దల ఆదేశాల మేరకు కణేకల్ పట్టణంలో ఆదివారం స్థాని క పార్టీ నాయకులు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్ర మానికి అనంతపురం పార్లమెంట్ కన్వీనర్ కె. చిరంజీవి రెడ్డి, జిల్లా ఇంచార్జి శ్రీనాథ్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు వసుం ధర, జిల్లా ఉపాధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి, జిల్లా కోఆప్షన్ నెంబర్ ఓ తిమ్మారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ హీరో జి రావు హాజర య్యారు. అనంతరం కనేకల్ మండల స్థానిక పార్టీ నాయకులు మండల అధ్యక్షుడు మల్లయ్య చౌదరి, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి మేఘనాథ్, మాల్యం, మారంపల్లి పార్టీ నాయకులు తో కలిసి పట్టణంలోని ఆరో వార్డులో నివాసం ఉంటున్న నాగ భూషణం స్వగహం సందర్శించి అనంతరం పట్టణంలోని పలు షాపులో యజమానులకు, ప్రజల వద్దకు నరేంద్ర మోదీ సుపరి పాలనపై ప్రజల చెంతకే చేర వేస్తూ కరపత్రాలను ప్రజలకు వివరిస్తూ అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ మాంతేశ్వరి జగదాంబ సరస్వతి పుణ్యస్మృతి దినోత్సవ వేడుకలు

అమరా పురం, జూన్ 25, మనం న్యూస్ : మండల కేంద్రమైన అమరాపురం పట్టణంలోని ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఓం శాంతి ప్రార్థన మందిరంలో ఆదివారం శ్రీ మాంతేశ్వరి జగదాంబ సరస్వతి 58వ పుణ్యస్మతీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండ లంలోని బ్రహ్మకుమారీలు, బ్రహ్మకుమారులు నడుమ భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాపిత బ్రహ్మ కుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం నిర్వాహకురాలు పుష్పక్క మాట్లాడుతూ భక్తులకు బోధనలు, ఉచ్చారణలు చేస్తూ శ్రీ మంతేశ్వరి జీవితం అనేది ఒక మెన్నతమైన జీవితమన్నారు. ఆమె దైవశ్వరుపులు అంటూ, ఆమె స్వయం భగవంతుని యొక్క ప్రతిరూప మన్నారు. ఆమె భగవంతుని యొక్క స్మతిలో తల్లీనమైనప్పుడు సాక్షాత్ దేవి స్వరూపిణి, సరస్వతి, లక్ష్మీల రూపంగా సాక్షాత్కారం జరిగిందన్నారు. ఆమె భగవంతుని సేవలో తన జీవితాన్ని సంపూర్ణ సమర్పణం చేశారని ఆమె సేవలను తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ, ఉద్యోగ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- ఓపిఎస్ సాధనే మా లక్ష్యం - ఫ్యాప్టో

కర్నూలు సిటీ, జూన్ 25, (మనం న్యూస్) : రాష్ట్ర ఫ్యాప్టో కమిటీ పిలుపు మేరకు కర్నూలు జిల్లా పరిషత్ సమావేశ భవనంలో కర్నూలు జిల్లా ఫ్యాప్టో చైర్మన్ యస్. గోకారి అధ్యక్షతన జరిన ఫ్యాప్టో జిల్లా సదస్సులో ఉపాధ్యాయ, ఉద్యోగ, విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఫ్యాప్టో కో చైర్మన్ కే. ప్రకాష్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.హృదయ రాజు, సహెచ్. తిమ్మన్న, సురేష్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర ఫ్యాప్టో కో చైర్మన్ ఆప్తరాష్ట్రం ప్రధాన కార్యదర్శి కాకి ప్రకాష్ రావు మాట్లడుతూ ఫ్యాప్టో రాష్ట్రంప్రభుత్వం సిపిఎస్ స్థానం లో జిపిఎస్ అనే విధానం ను బలవంతంగా ఉద్యోగుల పై రుద్దటానికి ప్రయత్నం చేస్తుంది. దీనికి ఫ్యా ప్టో ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించదు అని దాని కొరకు మండల స్థాయి నుండి రాష్ట్రం స్థాయి వరకు ఉద్యమాన్ని రూపొందించింది, ఉపాధ్యాయ, ఉద్యోగులకు తమ సమస్యలను తీర్చే సత్తా ఫ్యాప్టో కు వుంది అనే నమ్మకం వుంది, ఆ నమ్మకం ను ఫాప్టో నిలబెట్టుకుంటూ ముందుకు వెళుతుందని దానికి సహకరిస్తున్న ఉపాధ్యాయ మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఫ్యాప్టో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మరియు ఎస్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిమ్మన్న మాట్లడుతూ ఏపిజెఏసి యందు కూడా ఫ్యాప్టో సభ్య సంఘాలు ఉన్నాయి, అందుకే సిపిఎస్ రద్దు చేసే విషయంలో ఫ్యాప్టో సంఘాల నిర్ణయమే ఏపిజెఏసి నిర్ణయం గా వుంటుంది. ఎన్‌ఈపి అమలు చేయటం లో రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థ ను నిర్వీర్యం చేసే విధంగా చర్యలు తీసుకుంటుందని దానిని ఫ్యాప్టో వ్యతిరేకిస్తుంది అని తెలిపారు. ఫ్యాప్టో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఏపిటిఎఫ్ 1938 రాష్ట్రఅధ్యక్షుడు, ఏ పి జె ఏ సి రాష్ట్రసెక్రెటరీ జనరల్ హృదయ రాజు మాట్లడుతూ పి.ఆర్.సి సమయంలో ఉద్యమాన్ని ఫ్యాప్టో ప్రారంభించి తదనంతరము ఏపిజెఏసి లకు విడచి పెట్టడం జరిగింది, కానీ ఇప్పుడు ఫ్యాప్టో నే ఉద్యమాన్ని నడుపుతుంది అని తెలిపారు. యుటిఎఫ్ రాష్ట్రం సహా అధ్యక్షుడు సురేష్ కుమార్, మాట్లడుతూ విద్యా శాఖ ఉన్నత అధికారి అయిన ప్రవీణ్ ప్రకాష్, అర్ధరాత్రి అధికారుల ను వెంట పెట్టుకొని విద్యార్థుల ఇండ్లను సందర్శించి ప్రశ్నలు వేయటం, అంత మంది అదికారుల ను చూసి భయంతో వారు సమాధానం చెప్పలేక పోతే టీచర్స్ ను బలిపశువు లు గా చెస్తున్నారు. అయన తన పద్ధతి మార్చుకోవాలి. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి నాడు నేడు పనులు చేసిన టీచర్స్ త్యాగము ను అధికార్లు గుర్తించాలి అన్నారు. ఫ్యాప్టో కర్నూలు జిల్లా సెక్రెటరీ జనరల్ తిమ్మప్ప, రాష్ట్ర నాయకత్వం తీసుకున్న నిర్ణయం లను అమలు చేయ టం లో కర్నూలు జిల్లా ఎప్పుడూ ముందు వరుసలో వుంటుంది అన్నారు. ఈ సదస్సు లో నంద్యాల జిల్లా ఫ్యాప్టో సెక్రెటరీ జనరల్ సుబ్బన్న, హెడ్మాస్టర్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి నారాయణ ఏ పి టి ఎఫ్ 257 రాష్ట్ర కార్యదర్శి రవికుమార్, డిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గొట్ల చంద్ర శేఖర, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శ్రీమతి నాగమణి, ఏపిటిఎఫ్ 1938 జిల్లా ప్రధాన కార్యదర్శి మరియానందం, బిటిఎ రాష్ట్ర నాయకులు రామ శేషయ్య, బిటిఎ జిల్లా అధ్యక్షుడు భాస్కర్ ప్రసంగించారు. కర్నూలు జిల్లా ఫ్యాప్టో కోశాధికారి సేవా లాల్ నాయక్ వందన సమర్పణ తో సదస్సు ముగించిన ఉపాధ్యాయ సంఘాల సభ్యులు రాజ విహార్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఫ్యాప్తో సభ్య సంఘాలు యుటిఎఫ్ నుండి ఎల్లప్ప జయరాజు సుధాకర్ ఎస్‌టియు నుండి జనార్ధన్ ప్రసన్నరాజు నాగరాజు ఏపిటిఎఫ్ 257 నుండి రంగన్న నాగరాజు శివయ్య రామచంద్ర రెడ్డిఏ పిటిఎఫ్ 1938నుండి ఇస్మాయిల్ మరి యానందం హెడ్మాస్టర్ అసోసియేషన్ నారాయణ డిటిఎఫ్ నుండి కష్ణ యస్ సిఎస్‌టియు ఎస్.టి నుండి సాయిబాబా రుట అప్రితా కర్నూలు జిల్లా నంద్యాల జిల్లా అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శులు ఇతర నాయకులు పాల్గొన్నారు.

ద్రోణాచలం సేవా సమితి ఆధ్వర్యంలో అంత్యక్రియలు

డోన్, జూన్ 25, (మనం న్యూస్) : డోన్ పాతబుగ్గ మాలిక్ బాబా గుడి దగ్గర వెల్దుర్తి మండలం బోయినపల్లి కు చెందిన సుమారు 60సంవత్సరముల వడ్డే ఎల్లయ్య ఒక వద్దుడు నిన్న రాత్రి రెండు గంటల సమయంలో అకస్మాత్తుగా చనిపోవడం జరిగినది. భార్య పిల్లలు ఎవరూ లేరు బంధువులు ఉన్నా ఎవరూ అంత్యక్రియలకు సహకరించక పోవడంతో అన్ని తామై ద్రోణాచలం సేవా సైనికులు హిందూ సాంప్రదాయ పద్ధతిలో డోన్ హిందూ స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించడం జరిగినది. ఈ మహా కార్యక్రమానికి రోటరీ క్లబ్ రాజయ్య గౌడ్ వైకుంఠ రథాన్ని ఉచితంగా సమకూర్చారు. అంత్యక్రియలకు కావలసిన వస్త్రాన్ని ఉచితంగా చంద్రశేఖర్ రావ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ద్రోణాచలం సేవా సైనికులు షాధిఖానా రాజా, ల్యాబ్ టెక్నీషయన్ కరుణాకర్, తాహెర్ బాషా లు పాల్గొన్నారు.

ఘనంగా మారెమ్మకు పూజలు

మహానంది, జూన్ 25, మనం న్యూస్ : మహానంది మండలం, బుక్కాపురం గ్రామంలో మారెమ్మ అమ్మవారికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో నూతనంగా ఆలయనిర్మాణం చేసి మారెమ్మ దేవత విగ్రహ ప్రతిష్ఠ జరిగింది.బుక్కాపురం గ్రామానికి చెందిన మండల ఉపాధ్యక్షురాలు కుంచపు లక్ష్మీ నరసమ్మ, పెద్ద వెంకటేశ్వర్లు, వైసిపి నాయకులు కుంచపు ప్రసాద్, శీనులు అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం గ్రామస్తులకు బోజనాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కందుల వరలక్ష్మ, వెంకటసుబ్బారెడ్డి, రఘు రామిరెడ్డి, ఈశ్వరస్వామీ దేవస్థానం చైర్మన్ పెద్దవెంకట రాముడు, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

జూపాడు బంగ్లా, జూన్ 25, (మనం న్యూస్) : మండల కేంద్రంలోని బంగ్లా గ్రామము నందలి సచివాలయం 2 నందు గ్రామ సర్పంచ్ మొట్టె బాలయ్య మోతే పెద్దన్న ఆధ్వర్యంలో కర్నూల్ శాంతిరాం లేజర్ కంటి వైద్యశాల డాక్టర్లు ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు .గ్రామంలోని దాదాపు 100 మందికి కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్స అందించి. మందులు పంపిణీ చేశారు కంటిచూపు సమస్య అధికంగా ఉన్న వారికి ఉచితంగా ఆపరేషన్లను చేస్తామని వైద్యులు తెలిపారు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినందుకు జూపాడు బంగ్లా గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

సర్కారీ బడుల్లో వేధిస్తున్న ఉపాధ్యాయుల కొరత

- మండలంలో పని చేయలేము అంటున్న ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు
- బదిలీపై వెళ్లే వారే కానీ వచ్చేవారు కరువు
- ఇలాగైతే విద్యార్థుల చదువు సాగేదెట్ట

హోళగుంద, జూన్ 25, మనం న్యూస్ : హోళగుంద మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా వేధిస్తోంది. హోళగుంద మండలంలో 24 ప్రాథమిక పాఠశాలలు, 8 ప్రాథమికోన్నత పాఠశాలలు, 6 ఉన్నత పాఠశాలల్లో, దాదాపు 9761 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. సాధారణ బదిలీల్లో భాగంగా అనేక మంది ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లిపోయారు. దీనివల్ల మండలంలోని అనేక పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా, ఉపాధ్యాయులు లేని పాఠశాలలుగా మారుతున్నాయి. ఒకే ఉపాధ్యాయుడు నాలుగు నుండి ఐదు తరగతులకు బోధించాల్సిన పరిస్థితి నెలకొంది. మరీ ముఖ్యంగా మండలంలోని 24 ప్రాథమిక పాఠశాలలో దాదాపు 110 మంది ఉపాధ్యాయులు పనిచేసేవారు. అయితే సాధారణ బదిలీల్లో 30 మంది ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లిపోయారు. బదిలీపై వెళ్లిపోయే ఉపాధ్యాయులే కానీ వచ్చేవారు లేరు. ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో కూడా పరిస్థితి ఇలానే ఉంది. ఉపాధ్యాయులు లేక పోతే తమ పిల్లల చదువు సాగేదెట్ట అని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హోళగుంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. ఈ పాఠశాలలో దాదాపు 1800 మంది విద్యార్థులు తెలుగు, ఇంగ్లీషు, కన్నడ, ఉర్దూ మీడియంలలో విద్యను అభ్యసిస్తున్నారు. అయితే 1800 మంది విద్యార్థులకు కేవలం 20 మంది మాత్రమే ఉపాధ్యాయులు ఉన్నారు. అయితే ఈ పాఠశాలకు ఇంకా 30 మంది ఉపాధ్యాయుల అవసరం ఉంది అంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. 2018 సంవత్సరం తర్వాత కేవలం ఉపాధ్యాయుల బదిలీ లు, పదవీ విరమణలే తప్ప ఉపాధ్యాయ నియామకాలు చేపట్టలేదు. అందువల్లనే ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా వేధి స్తోందని పలువురు వాపోతున్నారు. ఉపాధ్యాయుల లేకుంటే తమ పిల్లలకు చదువు చెప్పేది ఎవరు, ఆ విద్యార్థుల భవిష్యత్తు ఏంటి అని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం మరియు విద్యాశాఖ అధికారులు స్పందించి మండల ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేక దష్టి సారించి విద్యా ర్థి-ఉపాధ్యాయ నిష్పత్తి 30:1 ఉండే విధంగా తగిన చర్యలు తీసుకొని ఉపాధ్యాయులను నియమించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

ప్రజా సంక్షేమమే జగనన్న ధ్యేయం - ఎమ్మెల్యే శిల్పా

మహానంది, జూన్ 25, మనం న్యూస్ : ప్రజా సంక్షేమమే జగనన్న ధ్యేయంగా పనిచేస్తున్నారని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అన్నారు. ఆదివారం మహానంది మండలం గాజులపల్లె గ్రామ పరిధిలోని బసాపురం, ఆంజనేయపురం, బుచ్చమ్మ తోట, బోయలకుంట్ల మెట్ట వద్ద 104 వ రోజు నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి పాల్గొన్నారు. ముందుగా వైసీపీ నాయకులు కొండా మధుసూదన్ రెడ్డి, గోపవరం సొసైటీ చైర్మన్ వడుగూరి రామకష్ణుడు, ఏపి మదాసికురువ రిజర్వేషన్ పరిరక్షణ సమితి శ్రీశైలం నియోజకవర్గ కన్వీనర్ గజ్జ పెద్దపక్కీరయ్య, ఎమ్మెల్యే శిల్పా ను పూలమాలలతో ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా ప్రతి గడప గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని వివరించి నాలుగేళ్ల పాలనలో అందించిన సంక్షేమ పథకాల బుక్‌లను అందించడం జరిగింది. అనంతరం ఆయా గ్రామాల్లో స్థానికంగా ఉన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకొని వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందచేస్తున్నారన్నారు. జగనన్న ప్రవేశ పెట్టిన అనేక రకాల సంక్షేమ పథకాలతో ప్రతి ఒక్కరూ లబ్ధి పొందారన్నారు. కుల, మతాలు పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల వారికీ వైసీపీ పాలనలో ఆర్థిక భరోసా కల్పించడం జరిగిందన్నారు. నవరత్నాలు పథకాలతో ప్రతి గడపలో ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు. వాలంటీర్, సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ పథకాలను నేరుగా ప్రజల వద్దకే అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వమన్నారు. కావున రాబోయే ఎన్నికల్లో జగనన్నను, మమ్మల్ని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే శిల్పా ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్ రెడ్డి, మండల వైసీపీ కన్వీనర్ కొమ్మా మహేశ్వర్ రెడ్డి, మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని, తహసిల్దార్ జనార్దన్ శెట్టి,ఎంపీడీవో శివ నాగజ్యోతి, విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి,ఎస్ఐ నాగేంద్రప్రసాద్,సర్పంచ్ చంటి, ఎంపిటిసి చౌటుపల్లె నరసింహులు, వీఆర్వో వెంకట రాముడు, పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ ఇర్ఫాన్, బోజ్జయ్య, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

అధికారులు నిష్పక్షపాతంగా ఓటర్ వెరిఫికేషన్‌ని నిర్వహించాలి

నందికొట్కూరు టౌన్, జూన్ 25, (మనం న్యూస్) : నందికొట్కూరు పట్టణంలొని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గౌరు వెంకట్ రెడ్డి , మాంద్ర శివానందరెడ్డి ఆదేశాల మేరకు క్లస్టర్ ఇన్చార్జిల సమావేశం ఆదివారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా నందికొట్కూరు అబ్జర్వర్ దేవెల్ల మురళి, నందికొట్కూరు నియోజకవర్గం అధికార ప్రతినిధి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి హాజరయ్యారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుందని, ఈ అరాచక పాలనకు చరమగీతం పాడాలని, ప్రజలకు అండగా నిలవాలని, తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బస్సు యాత్ర కొనసాగుతుందని ఆ యాత్రలో వైసిపి దుర్మార్గపు పాలన గురించి ప్రజలకు వివరిస్తూ, తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో జరిగినటువంటి అభివద్ధిని ప్రజలకు చెపుతూ రాబోవు కాలంలో తెలుగుదేశం పార్టీ చేయనున్న అభివద్ధి కార్యక్రమాలను మినీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించి ప్రజలను చైతన్యం చేసి ప్రజల భవిష్యత్తుకు తెలుగుదేశం పార్టీ గ్యారెంటీ అని భరోసా ఇస్తూ, ప్రస్తుత రాక్షస పాలనకు అంతం పలికే విధంగా ఎప్పటికప్పుడు ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, ప్రజలకు అండగా నిలవాలని, కోరుతూ క్లస్టర్ ఇన్చార్జీలు అయినటువంటి వారు, ఆరు మండలాల కన్వీనర్లు ఈ ప్రభుత్వం చేస్తున్నటువంటి దుర్మార్గపు చర్యలను ఎప్పటికప్పుడు పసిగడుతూ ఓటరు వెరిఫికేషన్ కార్యక్రమాన్ని , మ్యాపింగ్ కార్యక్రమాన్ని జాగ్రత్తగా పరిశీలించి నిర్వహించాలని, ఏ కొద్దిపాటి నిర్లక్ష్యం వహించిన ఫేక్ ఓట్లను నమోదు చేసి ఓటరు జాబితాలో ఎక్కించే ప్రయత్నం వైసీపీ ప్రభుత్వం చేస్తుందని, వారి ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని చెప్పడం జరిగింది. స్థానిక పట్టణ బైరెడ్డి నగర్‌లోని 1-157-133 అనే ఒకే నెంబర్ ఇంటిలో దాదాపు 103 ఓట్లను ఎక్కించడం జరిగిందని వీటిని ఎన్నికల అధికారులు తొలగించకుండా వెరిఫికేషన్ పూర్తి అయిపోయింది అని నివేదికలు పంపడం అనేటువంటిది చాలా దుర్మార్గమైన చర్య అని, ఇలాంటి ఫేక్ ఓట్లను తెలుగుదేశం పార్టీ ఎప్పటికప్పుడు గుర్తించి వాటిని ఎన్నికల అధికారి దష్టికి తీసుకు వెళ్లే విధంగా చేయాలని అదే కాకుండా ఊర్లలో లేనటువంటి వా ళ్ళవి ఆ ఊరికి సంబంధం లేనటువంటి వారి ఓట్లను వైసీపీ ప్రభుత్వం ఎక్కించి ఎన్నికలకు సిద్ధం కాబోతుంది కాబట్టి జాగ్రత్తతో ఈ దొంగ ఓట్లను ఏరివేసే కార్యక్రమాన్ని నిర్వహించాలని ఎన్నికల అధికారుల దష్టికి తీసుకువెళ్లి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఒకవేళ నకిలీ ఓటర్లను తొలగించని పక్షంలో ఎన్నికల అధికారుల పైన కూడా ఎలక్షన్ కమిషన్కు ఫిర్యాదు చేయడానికి తెలుగుదేశం పార్టీగా ఏ మాత్రం వెనకాడదని, అధికారులను హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జీలు లింగ స్వామి గౌడ్, ముర్తుజావలి, మహేశ్వర్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, చంద్రశేఖర్, సుభాన్, రమణా రెడ్డి, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

తుడిచెర్ల రోడ్డు నిర్మాణానికి సంతకాల సేకరణ

- స్పందించకపోతే పంచాయతీరాజ్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం : సీపీఐ

జూపాడు బంగ్లా, జూన్ 25, (మనం న్యూస్) : మండల పరిధిలోని తుడుచర్ల నుండి పారుమాంచాల వరకు రోడ్డు గుంతలమయంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందికరంగా ఉందని తక్షణమే అధికార యంత్రాంగం స్పందించి రోడ్డు నిర్మాణం చేపట్టాలని లేని పక్షంలో పంచాయతీరాజ్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని సిపిఐ జిల్లా నాయకులు ఎం. రమేష్ బాబు హెచ్చరించారు. ఆదివారం తుడుచర్ల గ్రామ బస్టాండ్ సెంటర్లో సిపిఐ ఆధ్వర్యంలో రోడ్డు నిర్మాణం చేపట్టాలని సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా నాయకులు ఎం రమేష్ బాబు మాట్లాడుతూ తుడుచర్ల నుండి పారమంచల గ్రామం వరకు 7 కిలోమీటర్ల పరిధిలో రోడ్డు గత పది సంవత్సరాల నుండి వేయకపోవడంతో గుంతలమయం గా మారిందని గుంతల మాయంతో వర్షం వస్తే ఎక్కడ గుంతలు ఉన్నాయో ఎక్కడ కిందపడతామో తెలియని అయోమయ పరిస్థితిలో ప్రజలు, రైతులు, ప్రయాణం చేస్తున్నారని ప్రమాదాలకు నిలయంగా ఈ రోడ్డు మారింది అన్నారు. పాలకులు రాజకీయ కొమ్ములాటలతో సమయపాలన చేస్తున్నారు. తప్ప రోడ్డు వేయించుకోవడంలో విఫలం చెందారన్నారు. తక్షణమే తుడి చర్ల రోడ్డు నిర్మాణం చేపట్టకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు సిపిఐ పార్టీ సిద్ధపడుతుందని పంచాయతీరాజ్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు నరసింహ, మహమ్మద్, ఆటో యూనియన్ నాయకులు జనార్దన్, మధు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఇండియన్ హ్యూమన్, రైట్స్ కౌన్సిల్ సెమినార్

- నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎం పవన్ కళ్యాణ్

కర్నూలు సిటీ, జూన్ 25, (మనం న్యూస్) : కర్నూలు జిల్లాలో ఘనంగా ఇండియన్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సెమినార్ జిల్లా ప్రెసిడెంట్ లక్ష్మీకాంతాచారి ఆధ్వర్యంలో ఘనంగా ఎస్.వి ప్యారడైజ్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎం పవన్ కళ్యాణ్ హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హ్యూమన్ రైట్స్ యొక్క విధి నిర్వహణలో తమ వంతు కషి చేస్తామని, హుమన్ రైట్స్ పట్ల అవగాహన కల్పించడం ఆనందదాయకమని ఆయన సభ్యులకు తెలియజేశారు. తదనంతరం జిల్లాలో చాలా మంది అమాయకులు ఏమీ తెలియక ఇబ్బందులు పడుతున్నారని, వారికి హ్యూమన్ రైట్స్ ఎప్పుడు అండగా ఉంటుందని, అలాంటి వారికి వెంటనే తమ వంతు కషి చేస్తామని జిల్లా నాయకులు తెలియజేశారు. హ్యూమన్ రైట్స్ తో ప్రజలకు అనేకమైన అవసరాలను తీర్చని సభ్యులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రెసిడెంట్ మనోహర్ రెడ్డి, కర్నూలు జిల్లా ప్రెసిడెంట్ లక్ష్మీకాంతాచారి, వైస్ ప్రెసిడెంట్ సురేష్ కుమార్, జనరల్ సెక్రెటరీ శశిధర్ రెడ్డి, లింగయ్య , వడ్డే రవికుమార్.మహమ్మద్, ఖలీల్, సభ్యులు ఉదయ్ కుమార్ గౌడ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌బికే యువగళం క్రికెట్ టోర్నమెంట్ రన్నర్ ఆఫ్ కొండూరు జట్టు

- క్రికెట్ క్రీడలో క్రీడా స్ఫూర్తి అందరికీ ఆదర్శం
- విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన టీడిపి నాయకులు

హిందూపురం, జూన్ 25, మనం న్యూస్ : శాసనసభ్యులు నందమూరి బాలకష్ణ స్ఫూర్తితో మండల టిడిపి పార్టీ నాయకులు ఎన్ బికే యువగళం పరిమిత ఓవర్ల క్రికెట్ టోర్నమెంట్ ను గత పది రోజుల నుండి కొండూరులో యువత ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఆదివారం ఫైనల్ లో కొండూరు జట్టు పై ఓబులాపురం జట్టు విజయం సాధించగా, విజేత ఓబులాపురం జట్టుకు ట్రోఫీతో పాటు 20,000 రూపాయలు నగదును రన్నర్ కొండూరు జట్టుకు ట్రోఫీతో పాటు 10,000 రూపాయల నగదు బహుమతిని నియోజకవర్గ సమన్వయకర్త శ్రీనివాసరావు టిడిపి నాయకులు నాగరాజు మండల కన్వీనర్ జయప్ప మంగేష్ ఈడిగ రమేష్ ల ఆర్థిక సహాయంతో అందించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాభివద్ధికి క్రీడాకారుల ప్రోత్సాహాన్ని అందించాలంటే ఇలాంటి ఉపయోగకరమైన టోర్నమెంట్లు ఏర్పాటు చేయడం శ్రేయస్కరమని పేర్కొన్నారు. క్రికెట్ ద్వారా క్రీడా స్ఫూర్తి అలబడుతుందని అదే అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు . అదేవిధంగా హిందూపురం పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి అంబికా లక్ష్మీనారాయణ ఫోన్లలో సలహాలు సూచనలు ఇస్తూ టోర్నమెంట్ దిగ్విజయంగా సాగడానికి వారి వంతు కషి చేశారు. టోర్నమెంట్ నిర్వాహకులు మాట్లాడుతూ టోర్నమెంట్ దిగ్విజయంగా సాగడానికి సహకరించిన ప్రతి జట్టు క్రీడాకారునికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జయప్ప నాయకులు నాగరాజు పట్టణ టిడిపి అధ్యక్షులు డి ఈ రమేష్ కుమార్ సర్పంచ్ సిద్ధార్థ నాయకులు మంగేష్ ఈడిగ రమేష్ శ్రీరాములు అశ్వర్థప్ప నాగన్న ఈశ్వర్ టిఎన్ఎస్ఎఫ్ నాయకులు అభి క్రీడాకారులు అదేవిధంగా టోర్నమెంట్ నిర్వాహకులు ధనుంజయ జయరాం సీనప్ప వెంకటేష్ తిరుమలేష్ కొండూరు యువత క్రీడాభిమానులు పాల్గొన్నారు.

జులై 10న కలెక్టరేట్ ముట్టడి చేస్తాం

కర్నూలు సిటీ, జూన్ 25, (మనం న్యూస్) : టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు పంపిణీ చేయాలంటూ కలెక్టరేట్ ను ముట్టడిస్తామని సిపిఐ నగర కార్యదర్శి రామకష్ణారెడ్డి తెలిపారు. ఆదివారం నగరంలోని బంగారు పేట లో టిట్కోయిలను పంపిణీ చేయాలంటూ సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ గిడ్డమ్మ అధ్యక్షత వహించారు. అనంతరం సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది .ఈ సందర్భంగా రామకష్ణారెడ్డి మాట్లాడుతూ టిడ్కో లబ్ధిదారులకు రాష్ట్రప్రభుత్వం తీరని అన్యాయం చేస్తుందని అన్నారు. కర్నూల్ నగరానికి కూతవేటు దూరంలో ఉన్న జగన్నాథ్ గట్టుపై ఇంద్రమ్మ ఇల్లు 2014లో జగన్నాథ్ లో టిడ్కో గహాలను 2009లో ప్రభుత్వం నిర్మించింది అన్నారు. ఆ గహాలను తక్షణమే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు అక్కడ మంచినీరు రోడ్లు మురికి కాలువలు కరెంటు సదుపాయాలు కల్పించి లబ్ధిదారులకు ఇవ్వాలని కోరారు దాదాపు 150 కోట్లు ఖర్చు చేసి కట్టించిన నిర్మాణాలు వధాగా ఉన్నాయన్నారు జగనన్న కాలనీ ఇంటి నిర్మాణం కొరకు రాష్ట్ర ప్రభుత్వం నుండి ఐదు లక్షల రూపాయలు రుణం మంజూరు చేసి ఇసుక సిమెంటు ఉచితంగా రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేయాలని ఆయన కోరారు. లేనిపక్షంలో జూలై 10 వ తారీఖున పెద్ద ఎత్తున కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నగర నాయకులు శ్రీనివాసరావు ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నాగరాజు, నాయకులు ఆంజనేయులు శేఖర్, బాబ్జి, ప్రభుదాసు గిరి,మహిళలు అంజనమ్మ, శివ, పార్వతి,చిన్నములు,లక్ష్మి, మధు,రంగా, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాను ఎడారిగా మార్చకండి

- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు పి. నిర్మల

కర్నూలు సిటీ, జూన్ 25, (మనం న్యూస్) : సిపిఎం న్యూ సిటీ కమిటీ కార్యకర్తల విస్తత స్థాయి సమావేశం, ఉదయం 10:30 గంటలకు స్థానిక కార్మిక కర్షక భవన్ నందు జరిగింది ఈ సమా వేషానికి ముఖ్య అతిథిగా హాజరైన పి నిర్మల గారు సమావేశాన్ని ప్రారంభిస్తూ గతంలో కరువులో అనంతపురం జిల్లా మొదటి స్థానంలో ఉండేదని కానీ జగన్ ప్రభుత్వ నిర్వాకం వల్ల కర్నూలు జిల్లా పరిశ్రమలు ప్రాజెక్టులు ఇతర మౌలిక రంగాలు అన్నింటిలో బాగా వెనకబడి వలసల జిల్లాగా ఖ్యాతి గడించిందని విమర్శించారు, ఈ జిల్లా సమగ్ర అభివద్ధి పట్ల ప్రభుత్వానికి గాని ప్రజలు ఎన్నుకున్న పార్లమెంట్ సభ్యులు గాని శాసనసభ్యులకు గాని చిత్తశుద్ధి లేదని విమర్శించారు జిల్లాలో ఒక్క పరిశ్రమ కూడా నూతనంగా స్థాపించినందున చదువుకున్న నిరుద్యోగులు అందరూ హైదరాబాద్ బెంగళూరు ఇతర రాష్ట్రాలకు వలసలు పోయి బ్రతుకుతున్నారని ఆవేదన తెలియజేశారు జిల్లాలో గుండ్రేవుల వేదవతి నగర డోన రిజర్వాయర్ లాంటి ప్రాముఖ్యమైన ప్రాజెక్టులు నిర్మిస్తే జిల్లా సాగునీటి తాగునీటి రంగాలలో సస్యశ్యామలం అవుతుందని నిర్మల గారు తెలియజేశారు సిపిఎం పార్టీ జిల్లా సమగ్ర అభివద్ధి కోసం ప్రాజెక్టు ఇంజనీర్లతో చర్చించి సమగ్రమైన ప్రణాళిక తయారుచేసి గతంలో ఉన్న ప్రభుత్వాలకు ప్రస్తుతం ఉన్న జగన్ ప్రభుత్వానికి పరిశ్రమలు ప్రాజెక్టుల స్థాపన గురించి వాటికి అనువైన వనరుల గురించి సమగ్ర నివేదిక సమర్పించిందని తెలిపారు కానీ ప్రభుత్వాలు ప్రజా ప్రతినిధులు స్పందించకపోవడం జిల్లాకు పట్టిన గ్రహణమని ఆమె తెలిపారు జగన్ ప్రభుత్వం ప్రజలకు బటన్ నొక్కి తాయలాలు ఇవ్వడం మాత్రమే చేస్తున్నదని జిల్లా సమగ్ర అభివద్ధి కోసం నిధులు వెచ్చించి అభివద్ధి చేయడంలో మాత్రం ఏ మాత్రం కషి లేదని విమర్శించారు కర్నూలు జిల్లాలో పరిశ్రమలు నిర్మించకుండా ప్రాజెక్టులు పూర్తి చేయకుండా జిల్లా అభివద్ధిలో ఎలాంటి సమగ్ర మార్పులు తీసుకురాలేరని ఆమె ప్రభుత్వానికి తెలియజేశారు కర్ణాటక ప్రభుత్వం తుంగభద్ర నదికి ఆవల అప్పర్ భద్ర ప్రాజెక్టు నిర్మిస్తున్న ప్రభుత్వం చలనం లేకుండా వ్యవహరిస్తున్నదని అప్పర్ భద్ర పూర్తి అయితే మన జిల్లాలో ఉన్న ప్రాజెక్టుల కు కూడా నీరుఅందక ఎడారులుగా మారుతాయి అని ఆమె తెలిపారు సిపిఎం పార్టీ నిరంతరం జిల్లా సమగ్రాభివద్ధి కోసం జిల్లా అంతట పాదయాత్రలు చేసి ప్రతి గ్రామంలో ఉన్న పరిస్థితులు అక్కడున్న వనరులు గురించి ప్రజల జీవన పరిస్థితులు ప్రాజెక్టుల ఆవశ్యకత పరిశ్రమల ఆవశ్యకత గురించి అనేక నివేదికలు సమర్పించిందని తెలిపారు ప్రభుత్వం స్పందించకపోవడంతో ప్రభుత్వంపై సుదీర్ఘమైన పోరాటాలు చేసి ప్రభుత్వ దష్టికి తీసుకొచ్చిందని అన్నారు థాయిలాండ్ ఇస్తున్న ప్రభుత్వం మరో చేతితో ఇంటి పన్నులు విద్యుత్ చార్జీలు ట్రూ అప్ చార్జీల రవాణాచార్జీల భారంతో ప్రజల నడ్డి విరుస్తున్నారని ఘాటుగా విమర్శించారు సిపిఎం పార్టీ మరోసారి జిల్లా సమగ్ర అభివద్ధి కోసం జిల్లాలో పరిశ్రమల స్థాపన కోసం ప్రభుత్వ వైద్యశాలలో మెరుగైన వైద్యం మెరుగైన సౌకర్యాల కల్పన కోసం ప్రజలపై పెరుగుతున్న భారాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటాలకు రూపకల్పన చేస్తుందని సిపిఎం పార్టీ కార్యకర్తలు ఈ సమస్యల పరి ష్కారం కోసం ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున పోరాటాలలో భాగ స్వాములను చేయాలని ఆమె కార్యకర్తలను కోరారు ఈ సమావేశానికి సిపిఎం నాయకులు నరసింహులు అధ్యక్షత వహించారు ఈ సమావేశంలో అంతర్జాతీయ పెట్టుబడి వాటి వల్ల ప్రజలపై పడుతున్న భారాలు సమాజంలో ఏర్పడుతున్న తీవ్ర అసమానతల గురించి ప్రజాశక్తి మేనేజర్ గార్లపెంట నరసింహులు దేశంలో పెట్టుబడిదారుల ఆర్థిక కేంద్రీకరణ ప్రైవేటీకరణ దుష్ఫలితాలపై సిపిఎం కార్యకర్తలకు వివరించారు ఈ సమావేశంలో సిపిఎం నగర కార్యదర్శి టి.రాముడు సిహెచ్.సాయి బాబా వేదికపై ఆసీనులయ్యారు.

క్రైస్తవ ప్రార్థనలో పాల్గొనండి

కర్నూలు సిటీ, జూన్ 25, (మనం న్యూస్) : భారతదేశంలోని, మణిపూర్ రాష్ట్రంలో జరిగిన క్రైస్తవులపై జరిగిన దాడులకు నిరసనగా, కర్నూలు సిటీ పాస్టర్ అసోసియేషన్ ఈఎస్టి ఆధ్వర్యంలో, రేపు రోజున సాయంకాలం 5 గంలకు కలెక్టర్ ఆఫీస్ ముందు క్రోవత్తులతో, మౌన ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు కన్వీనర్ బాను తెలిపారు, స్థానిక స్టాంటన్ చర్చిలో జరిగిన విలేకరుల సమావేశంలో, మాట్లాడుతూ, మణిపూర్ లోని క్రైస్తవులకు అండగా ఉండుటకు ప్రజలు ప్రార్థనతో ఏకీభవించాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, జైపాల్, విజయ్ కుమార్, సురేష్, దాసరి సుధీర్ పాల్గొన్నారు.

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హర్ దిల్ మే వైయస్ఆర్

- హమ్ సబ్ జగన్ కేసాథ్
- మైనార్టీలకు ఆదుకుంటున్న ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి
- రాష్ట్ర మైనారిటీ సలహాదారులు హబీబుల్లా

కర్నూలు సిటీ, జూన్ 25, (మనం న్యూస్) : కర్నూల్ ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్, పార్టీ కార్యాలయంలో కర్నూల్ నగర మైనారిటీ నాయకులతో రాష్ట్ర మైనారిటీ సలహాదారులు హబీబుల్లా, సమావేశం కావడం జరిగింది. హబీబుల్లా, మాట్లాడుతూ మైనారిటీలన్నా, మైనారిటీల సంక్షేమం అన్నా ప్రజలందరికీ గుర్తొచ్చేది దివంగత మహానేత డా. వైయస్ రాజశేఖర రెడ్డి, పాదయాత్రలో ముస్లిం సోదరుల కష్టాలు, కన్నీళ్లు తెలుసుకున్న వైయస్ఆర్, ముఖ్యమంత్రి అయ్యాక ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారు. ముస్లింలకు ఏకంగా 4 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన ఘనత ఆయనదే. తండ్రి ఆశయాలను పుణికి పుచ్చుకున్న జననేత, ఏపీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి మైనారిటీల అభ్యున్నతే పరమావధిగా నేడు అనేక పథకాల్లో వారికి పెద్ద పీట వేస్తున్నారు. ఇవన్నీ ప్రజల్లోకి తీసుకువెళ్లడం మన బాధ్యతాన్ని అన్నారు. 2019లో జగన్ అన్న ముఖ్యమంత్రి అయిన తర్వాత ఏ ఒక్క ముస్లిం కూడా ఆర్థిక ఇబ్బందులతో వెనకబడిపోకూడదనే ఆలోచనతో వారి అభ్యున్నతి. కోసం వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారు అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారు. నవరత్నాలతో ప్రజలందరికీ సంక్షేమాన్ని అందిస్తూ, వారి కుటుంబాల్లో ఒక సభ్యుడిగా నిలుస్తున్నారు. వారి ఆకాంక్షలకు అనుగుణంగా మైనారిటీ సబ్ ప్లాన్ తీసుకొచ్చి చరిత్ర సష్టించారన్ని అన్నారు. ముస్లింల సామాజికాభివద్ధికి, ఆర్థికాభివద్ధికి ఉన్న అడ్డంకులను జగనన్న ప్రభుత్వం తొలగించింది. గడిచిన నాలుగేళ్లలో డిబిటీ ద్వారా వివిధ పథకాల కింద 34,17,199 లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో రూ. 11,896 కోట్లు జమ చేసింది మరియు నాన్ డిబిటీ ద్వారా కొన్ని వేల కోట్ల రూపాయల నగదును మైనారిటీలకు అందించింది. ఇది గత ప్రభుత్వ హయాంలో కన్నా పది రెట్లు ఎక్కువ అన్ని తెలియజేశారు. పేద మైనారిటీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ ఇక్కడం ద్వారా ఉన్నత చదువులని అందుబాటులోకి తెచ్చిన డా. వైయస్ రాజశేఖర రెడ్డి, బాటలో వెలకట్టలేని విలువగల విద్యను ప్రతి ఇంటికి చేరేలా మన జగనన్న అమ్మఒడి కింద 3.06 లక్షల మంది ముస్లిం చిన్నారుల తల్లుల ఖాతాల్లోకి ఏటా రూ. 15,000 జమ చేస్తున్నారు. జగనన్న విద్యా దీవెన కింద 1.83 లక్షల మంది, జగనన్న వసతి దీవెనలో భాగంగా 1.99 లక్షల మంది ముస్లిం విద్యార్థులు లబ్ధి పొందారు. ఆర్థిక భారం పడుతుందనే ఆందోళన లేకుండా ఉన్నత విద్యను ముస్లిం మైనారిటీ వర్గానికి అందుబాటులోకి తెచ్చారు. ఇప్పటి వరకు 45 ఏళ్ళు పైబడిన 2.20 లక్షల మంది ముస్లిం అక్కచెల్లెమ్మలకు వైయస్ఆర్ చేయూత ద్వారా ఆర్థిక సహాయం అందించారు. 'వైయస్ఆర్ సున్నా వడ్డీ ద్వారా 4.44 లక్షల మంది స్వయం సహాయక సంఘాల ముస్లిం మహిళలకు సున్నా వడ్డీ రుణాలు అందించారని తెలియజేశారు.పేద ముస్లిం కుటుంబాల్లో వివాహాలు జరిగితే వైయస్ఆర్ షాదీ తోఫా కింద ఆర్థిక సహాయాన్ని పేద కుటుంబాలకు చెందిన ముస్లిం వధువులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పన అందించి కుటుంబ పెద్దగా నిలుస్తున్నారు మన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి. ప్రతి ఒక్కరికి సొంత ఇల్లు ఉండాలనేది ఒక కల. ఆ కలను సాకారం చేసేలా 1.29 లక్షల పేద ముస్లిం కుటుంబాలకు జగనన్న పేదలందరికీ ఇట్ల పథకం ద్వారా ఇళ్లు కట్టించి ఇస్తున్నారు. ఈ కార్యక్రమంలో నగర వైఎస్ఆర్సిపి మైనార్టీ నాయకులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీల బకాయిలు చెల్లించాలి

- 28న సచివాలయాల ముందు నిరసనలు
- ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ పిలుపు

కర్నూలు సిటీ, జూన్ 25 (మనం న్యూస్) : జిల్లాలో ఉపాధి హామీ పథకం ద్వారా పనిచేస్తున్న కూలీలకు గత ఎనిమిది వారాలుగా బిల్లులు రావడం లేదు, ఉపాధి కూలీల బకాయిలు చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీగా ఈనెల 28న గ్రామ సచివాలయం ముందు నిరసన కార్యక్రమాలు చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి నారాయణ పిలుపునిచ్చారు. వ్యవసాయ కార్మిక సంఘం కర్నూలు మండల ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక కేకె భవన్ లో కే వెంకట రాముడు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి నారాయణ మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు చేసిన కూలీలకు వారం రోజులుగా వేతనాలు ఇవ్వాలని చట్టంలో ఉన్నప్పటికిని నిధులు చెల్లించడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, పని చేసిన కూలీలకు వేతనాలు ఇవ్వాలని కూలీలను ఆదుకోవాలని కేంద్రాన్ని గట్టిగా అడగలేని దౌర్భాగ్య పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని ఆయన అన్నారు, అందుకే ఈనెల 28న గ్రామ సచివాలయాల ముందు తిండి అయిన పెట్టండి డబ్బులైన ఇవ్వండి అనే నినాదంతో నిరసన చేస్తున్నామని అన్నారు. ఇప్పటికే వర్షాలు సరిగా పడక వ్యవసాయ పనులు లేక కుటుంబ పోషణ కోసం ఉపాధి హామీ పనులకు వెళ్లిన కూలీలకు వేతనాలు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు అన్నారు, జిల్లా అధికారులు రోజువారీగా వీడియో కాన్ఫరెన్స్ లు, టెలికాన్ఫరెన్స్ లు సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నారు, అలాంటి అధికారులకు రెక్క ఆడితే గాని డొక్కనిందని పేదల బతుకుల గురించి ఎందుకు రాష్ట్ర ప్రభుత్వాన్ని గట్టిగా అడగలేకున్నారని ఆయన విమర్శించారు, పేదలకు పట్టెడు అన్నం పెట్టే పథకాన్ని నీరుగా అర్చేందుకు కుట్ర చేస్తున్నారని అన్నారు అందుకే ఉపాధి హామీ బకాయిల కోసం దశలవారీగా ఆందోళన చేస్తామని వారు అన్నారు.సమావేశంలో, మండల అధ్యక్షులు ఉషనయ్య, జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర, పాల్గొని మాట్లాడటం జరిగింది.అనంతరం మండల కమిటీని ఎన్నుకోవటం జరిగింది. అధ్యక్ష కార్యదర్శులుగా జగదీష్, గోపాల్, ఉపాధ్యక్షులుగా నూర్జహాన్, జ్యోతి,జయమ్మ,ప్రమీల, సహాయ కార్యదర్శిగా ప్రేమ ఆనందం, శికామణి రాజు,కోశాధికారిగా వి. రఘు,కమిటీ సభ్యులుగా రవి, సురేంద్ర, రాముడు, రాణమ్మ, రామకష్ణ,తిరుపతిరాజు, ఎం.వెంకటేశ్వర్లు, జయన్న, పద్మ, ఎన్. వెంకట్రాముడు,జి.రేణుక, చిట్టెమ్మ, శీలమ్మ, మైమూద్ ,హైమావతి, మాధవి. వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకోవ డం జరిగింది.

ఇందిరమ్మ గృహాల మౌలిక సదుపాయాల కొరకు తక్షణమే 150 కోట్లు కేటాయించాలి

కర్నూలు సిటీ, జూన్ 25, (మనం న్యూస్) : జగన్నాథ గట్టులో ఉన్న ఇందిరమ్మ గహాల మౌలిక సదుపాయాల కొరకు తక్షణమే 150 కోట్లు కేటాయించాలి. జగన్నాథ గట్టు నందు అసంపూర్తి నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ టిడ్కో గహాలను తక్షణమే పూర్తి చేసి లబ్ధిదారులకు పంపిణీ చేయాలని. ఇందిరమ్మ. టిడ్కో గహాల సాధన సమితి ఆధ్వర్యంలో 17వ వార్డు హార్ట్ అండ్ బ్రెయిన్ సర్కిల్ నందులి సందకాల సేకరణ నిర్వహించడం జరిగింది. ఇందిరమ్మ తిడికో గహాల సాధన సమితి కన్వీనర్ కే జగన్నాథం నగర పార్టీ కార్యదర్శి పి రామకష్ణారెడ్డి నగర సహాయ కార్యదర్శి సి మహేష్ మాట్లాడుతూ 2009 సంవత్సరంలో చేపట్టిన ఇందిరమ్మ గహాలకు అప్పటినుంచి అడపదడపా బిల్లులు ఇస్తూ అప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కర్నూల్ కు వరదల సందర్భంగా జగన్నాథ గట్టులో గహాలు మంజూరు చేయడం జరిగిందని వారన్నారు. దాదాపుగా 14 సంవత్సరాలు పూర్తయిన గాని ఇంతవరకు మాత్రం జగన్నాథ గట్టులో సరైనటువంటి బిల్లులు ఇవ్వడం గానీ అలాగే డ్రైనేజీ రోడ్లు కరెంటు ప్రజలకు అవసరమైనటువంటి సౌకర్యాలు కల్పించడంలో. మూడు ప్రభుత్వాలు మారిన గాని ఇంతవరకు వాటిని గుర్తించి సౌకర్యాలు బిల్లులు ఇవ్వడంలో వచ్చిన ప్రతి ప్రభుత్వం కూడా నిర్లక్ష్యం చేస్తా ఉందని వారు విమర్శించారు. అలాగే టిడ్కో గహాలకు సంబంధించి 2014 సంవత్సరంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు కర్నూల్ నగరంలో 10400 ఇండ్లుకు 500 /- 25000/- 50,000/-. 75 వేల వరకు డిడి ల రూపంలో తీసుకున్న ప్రభుత్వం మరి ఇంతవరకు కూడా వాటిని పూర్తి చేయకపోవడం అంటే చానా సిగ్గుచేటని వారు విమర్శించారు. అలాగే పూర్తయిన ఇళ్లను కూడా ఇంతవరకు మరి లబ్ధిదారులకు అందించకపోవడం సిగ్గుచేటు అన్నారు. అలాగే నగర కార్యవర్గ సభ్యులు బిసన్న. ఆ ద్వర్యంలో 16 వార్డు నందలి స్వామి రెడ్డి నగర్ లో ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులను కలుసుకొని సంతకల సేకరణ నిర్వహించడం జరిగింది. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి. కనీస సౌకర్యాలు కల్పించి లబ్ధిదారులకు ఇవ్వాలని వారి డిమాండ్ చేస్తూ లేని పక్షంలో భవిష్యత్తులో లబ్ధిదారులని కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర సమితి సభ్యులు సి.కుమార్ బాబయ్య వెంకటేష్ కష్ణ సురేష్ బీసమ్మ సంజన తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరిని రెగ్యులర్ చేయాలి

కర్నూలు సిటీ, జూన్ 25, (మనం న్యూస్) : రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీ ప్రకారంకాంట్రాక్టు మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని కాంట్రాక్ట్ ,ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ ఎం.డి అంజిబాబు అన్నారు కాంట్రాక్టు ఉద్యోగుల ఫెడరేషన్ నాయకుడు నాగరాజు అధ్యక్షతన కాంట్రాక్టు మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరికీ రెగ్యులర్ చేయాలని కోరుతూ రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది ఈ సందర్భంగా అంజిబాబు మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మేము అధికారంలోకి వస్తే కాంట్రాక్ట్ కార్మికులందరినీ రెగ్యులర్ చేస్తామని అసెంబ్లీలో ప్రకటించడం జరిగిందని అలాగే మేనిఫెస్టో కూడా విడుదల చేయడం జరిగిందని కానీ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేస్తామని పేరుతో కేవలం 10,177 మందిని మాత్రమే రెగ్యులర్ చేయడం సరైనది కాదని ఆయన విమర్శించారు రాష్ట్రంలో కనీసం మూడు లక్షల మంది కాంట్రాక్టు ఉద్యోగులు ఉన్నారని వారిని అందరిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు 2014 జూన్ రెండు కంటే ముందు ఉన్న వాళ్ళని మాత్రమే రెగ్యులర్ చేస్తామని ప్రకటించడం సరైనది కాదని అన్నారు. 2022 డిసెంబర్ 31 వరకు పనిచేస్తున్న కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని వారు డిమాండ్ చేశారు కాంట్రాక్టు ఉద్యోగి ఐదు సంవత్సరాలు సర్వీస్ పూర్తి అయిన వెంటనే రెగ్యులర్ అయ్యే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు టైం స్కేలు డైలీ వేస్ కంటిన్యూజెంట్ తదితర క్యాడర్ల ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని పార్టీ గెస్ట్ వ్యవస్థను ఫుల్ టైం గా మార్చాలని కోరారు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ప్రభుత్వ ఉద్యోగి కివస్తున్న అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు సంక్షేమ పథకాల అమలు చేయాలని పెన్షన్ రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాల పెంచాలని డిమాండ్ చేశారు సాధారణ సెలవులతో పాటు అనారోగ్య సెలవులు మెడికల్ లీవులు ఇవ్వాలనికోరారు ఈపీఎఫ్ ఈఎస్ఐలను కాంట్రాక్టు గెస్ట్ పార్ట్ టైం వివిధ స్కీంలలో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ వర్తింపజేయాలని కోరారు రాష్ట్రవ్యాప్తంగా గవర్నమెంట్ కాంట్రాక్టు అండ్ ఔట్సోర్సింగ్ ఫెడరేషన్ ఇచ్చిన పిలుపులో భాగంగా అన్ని రకాల పిలుపులను జయప్రదం చేయాలని రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానిం చింది మండల పట్టణ రౌండ్ టేబుల్ సమావేశాలు జూలై రెండవ తేదీ లోపల నిర్వహించాలని,జూలై 5వ తేదీన ముఖ్యమంత్రి గారికి ఈ మెయిల్స్ పంపించాలని,జూలై 8న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారికి ఈమెయిల్ పంపించాలని,జూలై 15వ తేదీన మంత్రులకు ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు అందజేయాలని జూలై 20వ తేదీన జిల్లా అధికారులకు వినతి పత్రాలు ఇవ్వాలని ఆగస్టు 5న నిరాహార దీక్షలు ఆగస్టు 14వ తేదీన చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సమావేశం తీర్మానించడం అయినదిఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి జె. నాగేశ్వరరావు సిఐటియు ఓల్డ్ సిటీ కార్యదర్శి ఎం విజయ్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ నుండి రంగస్వామి గవర్నమెంట్ హాస్పిటల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కిషోర్, సుజాత ఆర్టీసీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు నర్సింలు విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ నాయకులు పి రాజుతదితరులు పాల్గొన్నారు.

ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్

- కర్నూలు రేంజ్ డిఐజి ఎస్. సెంథిల్ కుమార్
- గ్రేవ్ కేసుల్లో తప్పనిసరిగా నిందితులకు శిక్షలు పడేలా చర్యలుండాలి
- కేసులు వీగిపోకూడదు
- రౌడీషీటర్లు, పాత నేరస్తుల, కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచండి

కర్నూలు సిటీ, జూన్ 25, (మనం న్యూస్) : కర్నూలు రేంజ్ డిఐజి కార్యాలయం నుండి కర్నూలు, నంద్యాల, కడప, అన్నమయ్య జిల్లాల ఎస్పీలతో కర్నూలు రేంజ్ డిఐజి ఎస్. సెంథిల్ కుమార్, వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. రౌడీషీటర్స్, ఎన్డిపిఎల్ (మాదక ద్రవ్యాలు) కేసులు, పెండింగ్ ట్రయల్ కేసుల వివరాలు, నిందితుల అరెస్టు, ఛార్జిషీటు దాఖలు, కోర్టు ట్రయిల్స్ వరకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో దిశానిర్దేశం చేశారు. స్వేచ్ఛకు భంగం కలిగేలా ప్రవర్తించే వారి పై పీడీ యాక్టులు, రౌడీ షీట్ ఓపెన్ చేయడం, రౌడీ షీట్ తొలగించడం వంటి వాటి గురించిన వివరాలను జిల్లాల వారీగా అడిగి తెలుసుకున్నారు. నేరస్తులను పోలీసు కస్టడికి తీసుకున్నప్పుడు విచారణ సమయంలో తీసుకోవలసిన పలు జాగ్రత్తలను డిఐజి సూచించారు. ఈ సంధర్భంగా కర్నూలు రేంజ్ డిఐజి మాట్లాడాతూ, ఆయా జిల్లాలలోని రౌడీషీటర్స్ పై పటిష్టమైన నిఘా ఉంచాలన్నారు. నేరాలు జరగకుండా చూడాలన్నారు. నిందితులకు కోర్టులో శిక్షలు పడేవిధంగా చూడాలన్నారు. అలా శిక్షలు పడినప్పుడే మార్పు వస్తుందన్నారు. జైలు నుండి బెయిల్ పై విడుదలయ్యే నిందితుల కదలికల పై నిఘా ఉంచాలన్నారు. స్పెషల్ బ్రాంచ్ పోలీసులు ఎప్పటికప్పుడు ముందస్తు సమాచారాన్ని సేకరిస్తుండాలన్నారు. పోలీసు అధికారులు కోర్టు మెజిస్ట్రేట్ ను ప్రతి శనివారం కలిసి కేసుల స్థితి గతి గురించి మాట్లాడి ట్రయల్స్ త్వరగా వచ్చే విధంగాను, శిక్ష పడేవిధంగా చూడాలన్నారు. బస్ స్టాండ్స్, రైల్వే స్టేషన్స్, విద్యాసంస్థలు తదితర ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించాలన్నారు. గంజాయి విక్రయిస్తున్న నిందితులను గుర్తించి గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడి నుండి అక్రమ రవాణా జరుగుతుందో ఆ మూలాలను గుర్తించి అరికట్టాలన్నారు. మత్తు పదార్థాల అక్రమ రవాణా అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో కర్నూలు జిల్లా ఎస్పీ జి.కష్ణకాంత్, నంద్యాల జిల్లా ఎస్పీ. కె.రఘువీర్ రెడ్డి, కడప జిల్లా ఎస్పీ కే.కే.ఎన్.అన్బురాజన్, అన్నమయ్య జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు, డిఎస్పీలు, సిఐలు పాల్గొన్నారు.

రేపు మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం

నందికొట్కూరు, జూన్ 25, (మనం న్యూస్) : పురపాలక సంఘ సాధారణ సమావేశాన్ని 27వ తేదీ మంగళవారం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ పి.కిషోర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి సంబంధిత అధికారులు మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్లు కౌన్సిలర్లు హాజరుకావాలని తెలియజేశారు. పట్టణంలోని పలు సమస్యలపై చర్చ జరుగుతుందని అన్నారు. వర్షాకాలంలో డ్రైనేజీ మరియు కల్వర్ట్ ల నిర్మాణాల సమస్యలపై సభ్యులు సాధారణ సమావేశంలో పాల్గొని చర్చలో పాల్గొనాలని మున్సిపల్ కమిషనర్ పి.కిషోర్ తెలిపారు.

ట్రయల్స్‌ను వాయిదా వేయాలని మాత్రమే కోరాం

ఆసియా గేమ్స్ ట్రయల్స్ నుంచి ఆరుగురు రెజ్లర్లకు మినహాయింపు ఇవ్వడంపై దుమారం రేగుతోంది. ఆందోళనతో లాభపడాలని చూస్తున్నా రంటూ వినేశ్ ఫోగట్, భజ్రంగ్ పూనియాతోసహా మిగతా నలుగురిపై తోటి రెజ్లర్లు విమర్శలు గుప్పిస్తున్నారు. దాంతో, వాళ్ల నోళ్లు మూయిం చేందుకు వినేశ్ ఫోగట్ బృందం స్పందించింది. తాము ఆసియా గేమ్స్ ట్రయిల్స్ను వాయిదా వేయాలని మాత్రమే కోరామని, మినహాయింపు ఇవ్వాలని అడగలేదని తేల్చి చెప్పింది. అందుకు సాక్ష్యంగా కేంద్ర క్రీడల మంత్రి అనురాగ్ ఠాకూర్‌కు రాసిన లేఖను వినేశ్ ఫోగట్ తన ట్విట్టర్లో పెట్టిం ది. 'ఆందోళనలో పాల్గొనడం కారణంగా ఆరు నెలలు గా మేము రెజ్లింగ్ సాధన చేయలేదు. అందుకని ఆసియా గేమ్స్ ట్రయల్స్ను వాయిదా వేయాలని క్రీడల మంత్రికి ఉత్తరం రాశాం' అని ఫోగట్ తన ట్వీట్లో తెలిపింది. అంతేకాదు తమపై వస్తున్న ఆరోపణలు నిజమని తేలితో రెజ్లింగ్ను వదిలేస్తామని కూడా స్పష్టం చేసింది.

ఉద్యమానికి బ్రేక్

భారత రెజ్లింగ్ సమాఖ్య మాజీ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్‌పై చర్యలు తీసుకోవాలని రెజ్లర్లు వినేష్ ఫోగట్ నేతృత్వంలో ఆందోళనకు దిగిన విషయం తెలిసిందే. అతడిపై ఎఫ్ఐఆర్ నమోదుకావడంతో రెజ్లర్లు ఉద్య మానికి బ్రేక్ ఇచ్చారు. ఆసియా గేమ్స్‌లో ఆడేందుకు తమను అనుమతించాలని క్రీడల మంత్రి అనురాగ్ ఠాకూర్ను కలిశారు. దాంతో, ట్రయల్స్ నుంచి వినేశ్ ఫోగట్, భజ్రంగ్ పూనియా, సాక్షి మాలిక్, సంగీత ఫోగట్, సత్యవర్త్ కడియన్, జితేందర్ కిన్హలకు ఒలిం పిక్ సంఘం అడ్ హక్ కమిటీ మినహాయింపు ఇచ్చింది.

ఒకే ఒక బౌట్

ఆగస్టులో నిర్వహించనున్న ఒకే ఒక బౌట్లో పోటీ పడేందుకు వీళ్లకు అనుమతించింది. దాంతో, ఆయా విభాగాల్లోని ట్రయల్స్ విజేతలతో ఈ ఆరుగురు పోటీ పడితో సరిపోతుందని చెప్పింది. ఆగస్టు 5 నుంచి 15 వరకు ఈ ఆరుగురికి పోటీలు నిర్వహిస్తామని అడ్‌హక్ కమిటీ అధ్యక్షుడు భూపేందర్ సింగ్ బజ్వా తెలిపాడు.

విమానంలో క్యాండీ క్రష్ ఆడిన ధోనీ.. చాక్లెట్లు ఆఫర్ చేసిన ఎయిర్‌హోస్టెస్

భారత జట్టు మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీకి ఉన్న క్రేజ్ గురించి తెలిసిందే. మైదానంలోనే కాదు బయట కూడా ఎంతో ప్రశాంతంగా ఉండే ఈ మిస్టర్ కూల్ వీడియో ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. ఈ వీడియోలో ధోనీ ఏం చేశాడో తెలుసా..? విమానంలో ఎకానమీ క్లాస్లో వెళ్తూ ఎంచక్కా క్యాండీ క్రష్ ఆడుతున్నాడు. అంతలోనే ఒక ఎయిర్హోస్టెస్ అతడికి దగ్గరకు వచ్చింది. డెయిరీ మిల్క్, ఇతర రకాల చాక్లెట్లు ఆఫర్ చేసింది. ఆమెను చూసి చిన్నగా నవ్విన ధోనీ.. చిన్నచాక్లెట్ ప్యాకెట్ తీసుకున్నాడు. ఇదంతా ఒక ప్రయాణికుడు వీడియో తీసి ట్విట్టర్లో పెట్టాడు. వీడియో చూసిన అభిమానులు ధోనీని మెచ్చుకోకుండా ఉండలేక పోతున్నారు. 'మిగతా క్రికెటర్లు బిజినెస్ క్లాస్లో ప్రయాణిస్తారు. కానీ, తాలా మాత్రం ఎకానమీ క్లాస్లో వెళ్తున్నాడు. సాదాసీదాగా ఉంటాడనే దానికి ధోనీ నిజమైన ఉదాహరణ' అని కామెంట్లు పెడుతున్నారు.

అనుభవం లేని ఆటగాళ్లతో..

ఐపీఎల్ 16వ సీజన్(ఐపీఎల్ 2023)లో ధోనీ తన మార్క్ కెప్టెన్సీతో ఆకట్టు కున్నాడు. ఆ పెద్దగా అనుభవం లేని ఆటగాళ్లతోనే చెన్నై సూపర్ కింగ్స్ జట్టును ఫైనల్ వరకు తీసుకెళ్లాడు. ఫైనల్లో రవీంద్ర జడేజా (11 నాటౌట్) సంచలన ఆటతో చెన్నైకి కప్పు అందించాడు. దాంతో, ధోనీ సేన ఐదో సారి ఐపీఎల్ చాంపియన్గా అవతరించి ముంబై ఇండియన్స్ రికార్డు సమం చేసింది. ఫైనల్ తర్వాత ధోనీ ముంబైలో మోకాలి సర్జరీ చేయించుకున్నాడు. సర్జరీ సక్సెస్ అయ్యాక ఫ్యామిలీతో కలిసి సొంత రాష్ట్రం జార్ఖండ్కు వచ్చేశాడు. పదహారో సీజన్లో 16 మ్యాచ్లు ఆడిన ధోనీ 182.45 స్ట్రైక్ రేటుతో 104 పరుగులు చేశాడు. ఆడింది కొన్ని బంతులే అయినా ధనాధన్ ఆటతో ఫ్యాన్సును అలరించాడు.



నంబర్ 1 స్థానం కోసం అతడితో పోటీ పడడం బాగుంది : అల్కరాజ్

టెన్నిస్ పురుషుల సింగిల్స్లో ప్రస్తుతం నొవాక్ జకోవిచ్, నయా సంచలనం కార్లోస్ అల్కరాజ్ హవా నడుస్తోంది. వీళ్లలో ఎవరో ఒకరు కొన్ని రోజులుగా నంబర్ వన్ స్థానంలో నిలుస్తున్నారు. అభిమానుల్లో ఆసక్తి పెంచిన ఈ నంబర్ 1 రేసు గురించి రెండో సీడ్ అల్కరాజ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. నంబర్ 1 స్థానం కోసం నొవాక్ జకోవిచ్తో పోటీ పడడం చాలా బాగుందని అన్నాడు.

క్వీన్స్ క్లబ్ చాంపియన్షిప్ ఫైనల్ ఫైట్కు సిద్ధమవుతున్న అతను ఏం చెప్పాడంటే..? 'టాప్ సీడ్ కోసం నేను పెద్దగా ఆలోచించడం లేదు. అయితే.. జకోవిచ్తో పోటీపడడం నాకు చాలా ఉపయోగపడుతోంది. ఇది ఒకరకంగా నాకు అదనపు మోటివేషన్. నంబర్ 1 స్థానం కోసం నాకు, జకోవిచ్ మధ్య అందమైన పోటీ జరుగుతోందని అనుకుంటున్నా. అయితే.. నంబర్ 1 ఆటగాడిగా వింబుల్డన్ టోర్నమెంట్లో బరిలోకి దిగాలనేది నా కల' అని ఈ స్పెయిన్ స్టార్ తెలిపాడు. ఫ్రెంచ్ ఓపెన్ సెమీఫైనల్ ఓటమితో అల్కరాజ్ మొదటి ర్యాంక్ కోల్పోయాడు. మరోవైపు.. టైటిల్ నెగ్గిన జకోవిచ్ వరల్ నంబర్ 1 ర్యాంక్ సొంతం చేసుకున్నాడు.

ఫైనల్లో గెలిస్తే..

అయితే.. జకోను వెనక్కినెట్టేందుకు అల్కరాజ్ ముందు సువర్ణావకాశం ఉంది. క్వీన్స్ క్లబ్ చాంపియన్షిప్ ఫైనల్లో గెలిస్తే అతను మళ్లీ అగ్రస్థానానికి చేరతాడు. టైటిల్ పోరులో ఆస్ట్రేలియాకు చెందిన అలెక్స్ డీ మినౌర్‌ను అల్కరాజ్ ఢీ కొట్టనున్నాడు. అతను క్వీన్స్ క్లబ్ ఫైనల్కు చేరడం ఇదే మొదటిసారి. ఇంతకుముందు బోరిస్ బెకర్(1985), లీటన్ హెవిట్(2000), జాన్ మెకన్రో(1978), జిమ్మీ కోనర్స్(1972) ఈ ఫీట్ సాధించారు.

ఇలియానా కామెంట్స్ వైరల్

సీనియర్ హీరోయిన్ ఇలియానా ప్రేమ పై ఇప్పటికే అనేక పుకార్లు వినిపించాయి. ఈ లోపే ఆమె గర్భవతి అయింది. మొత్తానికి త్వరలోనే హీరోయిన్ ఇలియానా తల్లి కానుంది. ఇన్టా వేదికగా తన అభి మానులతో ముచ్చటించిన ఇలియానా ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది. తన బేబీ హార్ట్ బీట్ తొలిసారి విన్నప్పుడు కలిగిన ఆనందాన్ని మాటల్లో చెప్పలేనని, కన్నీళ్లు వచ్చేశాయని ఇలియానా తెలిపింది. మన శరీరాకృతి గురించి ఎవరెన్ని మాట్లాడినా.. ప్రెగ్నెన్సీ సమయంలో బరువు పెరగడం గురించి పెద్దగా ఆలోచించాల్సిన అవసరం లేదని ఇలియానా కామెంట్స్ చేసింది.అలాగే ఇలియానా ఇంకా మాట్లాడుతూ.. తాను కూడా మనిషినేనని, కొన్నిసార్లు తాను కూడా బాధపడ్డానని చెప్పింది. తన చుట్టూ ఉన్న వ్యక్తులు గొప్పవారని, తనలో ఒక జీవి ప్రాణం పోసుకుంటోందనే విషయాన్ని తరచూ గుర్తు చేసేవారని తెలిపింది. ఇలియానా.. కత్రీనా కైఫ్ సోదరుడు 'సెబాస్టియన్ లారెంట్ మిచెల్'తో లవ్ లో ఉందని.. ఆ ప్రేమ ఫలితంగానే ఆమె తల్లి కాబోతుంది అని టాక్ ఉంది.

ప్రాజెక్ట్ - Kలో కమల్ పాత్రపై నాగ్‌అశ్విన్ కామెంట్స్

పాన్ ఇండియా స్టార్ హీరో, రెబల్ స్టార్ ప్రభాస్ ప్రధాన పాత్రలో, టాలెంటెడ్ డైరెక్టర్ నాగ్ అశ్విన్ దర్శకత్వం లో తెరకెక్కుతున్న చిత్రం ప్రాజెక్ట్ కే. ఈ చిత్రం లో యూనివర్సల్ స్టార్ హీరో కమల్ హాసన్ ఒక కీలక పాత్రలో నటించనున్నారు. దీనిపై నేడు మేకర్స్ అధికారిక ప్రకటన ఇవ్వడం జరిగింది. అయితే ఈ విషయం పై డైరెక్టర్ నాగ్ అశ్విన్ ఎగ్జైట్ అయ్యారు. ఈ మేరకు పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.కమల్ హాసన్ ఒక లెజెండ్, ఈ సినిమా లోని పాత్ర కోసం ఈ లెజెండ్ మాకు అవసరం. ఏదైనా నేర్చుకోడానికి వేచి ఉండలేను అంటూ చెప్పుకొచ్చారు డైరెక్టర్ నాగ అశ్విన్. దీపికా పదుకునే హీరోయిన్ గా నటిస్తున్న ఈ సైన్స్ ఫిక్షన్ సినిమాలో అమితాబ్ బచ్చన్, దిషా పఠాని కీలక పాత్రల్లో నటిస్తున్నారు. వైజయంతి మూవీస్ పతాకంపై నిర్మిస్తున్న ఈ చిత్రానికి సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నాడు. వచ్చే ఏడాది ఈ చిత్రం వరల్ వైడ్ గా భారీగా థియేటర్ల లో గ్రాండ్ రిలీజ్ కి రెడీ అవుతోంది.

హనుమాన్‌పై ప్రశాంత్‌వర్మ ఇంట్రెస్టింగ్ అప్‌డేట్

పాన్ ఇండియా సినిమా దగ్గర మన టాలీవుడ్ నుంచి క్రేజీ హైప్ రేపిన రీసెంట్ చిత్రాల్లో అయితే యంగ్ అండ్ టాలెంటెడ్ దర్శకుడు ప్రశాంత్ వర్మ అలాగే యంగ్ హీరో తేజ సజ్జ కాంబినేషన్‌లో మన టాలీవుడ్ నుంచి రాబోతున్న ఫస్ట్ ఎవర్ సూపర్ హీరో సినిమా ఇది. ఇక ఇప్పటికే వచ్చిన ఫస్ట్ టీజర్ తో భారీ హైప్‌ని సొంతం చేసుకోగా ఈ చిత్రం విజువల్స్ పరంగా ఇంకా వర్క్ పెండింగ్ ఉండడంతో రిలీజ్ వాయిదా వేశారు. ఇక ఇదిలా ఉండగా లేటెస్ట్‌గా అయితే దర్శకుడు ప్రశాంత్ వర్మ ఇంట్రెస్టింగ్ అప్డేట్‌ని అందించాడు. ప్రస్తుతం ఈ చిత్రం విఎఫ్ఎక్స్ పనుల్లోనే బిజీగా ఉన్నట్టుగా ఓ ఇంట్రెస్టింగ్ పిక్‌ని కూడా షేర్ చేసాడు. మరి ఇందులో అయితే విజువల్‌గా రెడీ చేస్తున్న బాల హనుమాన్ అయితే కనిపిస్తున్నాడు. దీనితో అయితే ఆడియెన్స్ మరింత ఎగ్జైట్ అవుతూ ఈ సినిమా రిలీజ్ డేట్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Akshara Printers, Jana chaitanya Colony, Plot No.47, Tiruchanoor Road, Tirupathi (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.